




www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 3 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 98 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## కొన్ని వస్తువులపై జిఎస్టీ భారం తగ్గింపు




## హెల్త్ టూరిజం హబ్‌గా

# హైదరాబాద్ అభివృద్ధి

**తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం**

**కార్పోరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు**

**బంజరాహిల్స్‌లో ఎఐజి ఆస్పత్రిని ప్రారంభించిన సిఎం**

**నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన రేవంత్**







హైదరాబాద్,జులై 2

...ష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతున్నామని..

## మృతుల కుటుంబాలకు

# కోటి పరిహారం

**అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం**

**క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే**

**ప్రమాదంలో 40 మంది మృతి..33మందికి గాయాలు**

**ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం**

**కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన**



# మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

**జనవరి 28 నుంచి 31 వరకు**

**నాలుగు రోజుల జాతర**



ములుగు,జులై2:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతర తేదీలు ఖరారయ్యాయి. మేడారం మహా జాతర 2026 తేదీలను కోయ పూజారులు ప్రకటించారు. 2026 జనవరి 28 నుంచి 31

## దేశానికి మోడల్‌గా తెలంగాణ

# డిజాస్టర్ మేనేజిమెంట్

**తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ**

**...దీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు**

**రెవెన్యూ,సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి**

హైదరాబాద్,జులై 2

ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అధారిటీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్యస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను,



## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి**

**హైదరాబాద్,జులై 2:**

అధికారంలో ఉన్నా లేకపోయినా, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మంత్రి వాకిటి శ్రీహరి చెప్పారు. పేదల ఆకలి తీర్చడం, బడుగు బలహీన వర్గాల అవసరాలను తీర్చడమే కాంగ్రెస్ అసలైన లక్ష్యమని అన్నారు. ప్రతి బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు మంత్రులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులతో



## చేనేత కార్మికుల రుణమాఫీకి 33 కోట్లు

**5691 మంది చేనేత కార్మికులకు లబ్ది**

**పరిపాలన అనుమతులు జారీచేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడి**

హైదరాబాద్,జులై 2:

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు, చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ కోసం రూ. 33 కోట్లకు పరిపాలన అనుమతులు జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. దీంతో 5,691 మంది చేనేత కార్మికులకు లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. ఇంతకుముందు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 2017 ఏప్రిల్ 1వ తేది నుండి 2024 మార్చి 31 వరకు అన్ని బ్యాంకులు మరియు



# హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి

పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# చేనేత కార్మికుల రుణమాఫీకి 33 కోట్లు

జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో చేనేత వస్త్రాల ఉత్పత్తి, వృత్తి సంబంధిత కార్యకలాపాల కోసం తీసుకొన్న రూ. లక్ష వరకు రుణాల (అసలు, వడ్డీ కలిపి)కే మాఫీ వర్తిస్తుందని మంత్రి తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాల వారిగా లబ్దిదారుల వెరిఫికేషన్ ప‌క్రియ కొనసాగు తుందని, వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే కార్మికుల ఖాతాలలో రుణమాఫిని జమ చేయడం జరుగుతుందని అన్నారు. రుణ మాఫీ జరిగిన అనంతరం చేనేత కార్మికులు కోరుకుంటే బ్యాంకర్లు మళ్లీ ఆ మేరకు రుణాన్ని బ్యాంకులు మంజూరు చేస్తాయని మంత్రిగారు పేర్కొన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చేనేత కార్మికుల సంక్షేమం కోసం దాదాపు 920 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. చేనేత కార్మికులకు ఎల్లప్పుడు పనికల్పించాలనే ఉద్దేశ్యంతో అన్ని ప్రభుత్వ శాఖలు ÷ఉఅక్ష నుండే వస్త్రాలు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు, అందుకు అనుగుణంగా ఇప్పటికే 579 కోట్ల విలువైన వస్త్రాలకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఆర&ఢర్లు వచ్చాయని అన్నారు. ఇందిరా మహిళాశక్తి చీరల పథకం ద్వారా సిరిసిల్లలోని 16 వేల మరమగ్గాలకు నిరంతరం పని కల్పించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. 193 కోట్లు చేనేత అభయహస్తం పథకాన్ని అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వం కార్మికులకు చెల్లించకుండా వదిలేసిన 290 కోట్లను నేతన్నకు చేయూత పథకం కింద కార్మికుల ఖాతాలలో జమ చేశామన్నారు. మా ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా మరోసారి తెలియజేశారు.

# మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

పంగారెడ్డి,జులై2: పాశమైలారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయపడినట్లు పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరఫున కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్ఛ్సేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నారు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివేస్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపారు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు. ప్రమాదంపై స్టాక్ ఎక్ఛేంజ్ కు సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇక సిగాచి కంపెనీపై 4 సెక్షన్ల కింద కేసు నమోదైంది. కంపెనీ ఉద్యోగి యశ్వంత్ ఇచ్చిన కంప్లైంట్ తో కేసు నమోదయ్యింది. కంపెనీలో వాడుతున్న పాత మిషనరీ కారణంగా పేలుడు సంభవించినట్లు ఎఫ్ఐఆర్ లో పోలీసులు పేర్కొన్నారు.

# మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

వరకు జాతర జరుగనుంది.మేడారంలో 2026లో నిర్వహించే శ్రీ సమ్మక్క సారలమ్మ మహాజాతర తేదీలను పూజారులు ఖరారు చేశారు. జాతర తేదీలను పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ప్రకటించారు. బుధవారం మేడారంలోని ఎండోన్‌మెంట్ కార్యాలయంలో పూజారులు, పుర ప్రజలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు మాట్లాడారు.2026 జనవరి 28వ తేదీ నుంచి మేడారం జాతర ప్రారంభం అవుతుందని తెలిపారు. 28న బుధవారం సాయంత్రం కన్నెపల్లి నుండి సారలమ్మ, పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజు, కొండాయి నుండి గోవిందరాజులను గ్ద్దెలపైకి తీసుకొస్తారని, జనవరి 29వ సాయంత్రం చిలుకలగుట్ట నుండి సమ్మక్క తల్లిని గద్దె మీదకు తీసుకొస్తారని తెలిపారు. అదేవిధంగా జనవరి 30వ తేదీన వన దేవతలకు మొక్కులు చెల్లింపులు, జనవరి 31వ తేదీన తల్లుల వన ప్రవేశం ఉంటుందని ప్రకటించారు. అనివార్య కారణాల రీత్యా 2024 జాతర తేదీలను 9 నెలల ముందుగానే ప్రకటించారు.

నాలుగు రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది. ఆపై 30న వన దేవతలకు భక్తులు తమ తమ మొక్కులను చెల్లించే కార్యక్రమం ఉంటుంది. 31న సాయంత్రం 6 గంటల సమయంలో సమ్మక్క, సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజు దేవుళ్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని కోయ పూజారులు వెల్లడించారు. ఈ జాతరకు ఏర్పాట్లు చేయాల్సిందిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూజారులు కోరుతున్నారు. కాగా.. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం జాతర జరుగుతుంది. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ జాతరను నిర్వహిస్తుంటారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ది చెందింది.

# దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్‌లటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ 'వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్ధాయి నుంచి కింది స్ధాయి వరకు అందించేలా వ్యవస్ధను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్ధ మరింత బలోపేతం కావాలని అన్నారు. రాష్ట్ర స్ధాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం అన్నారు.నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్ధానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చే?స్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్దం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్ద సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపోయానని ఈ సందర్బంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక

ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమిషనర్ సృజన, సిపి డిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ముజముల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

మాట్లాడి సమస్యల పరిష్కారానికి ప్రయత్నించామని చెప్పారు.ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ అభిమతాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 90 వినతులు వచ్చినట్లు తెలిపారు. వీటిలో అధికంగా ధరణి బాధితుల సమస్యలే ఉన్నాయని చెప్పారు. ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వమంతా కృషి చేస్తోందని తెలిపారు. ఓ పేదవాడు నేరుగా మంత్రిని కలిసి సమస్య వినిపించడం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందన్న సంగతి ప్రజలు గుర్తుపెట్టుకోవాలన్నారు. అలాగే, బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో హరీష్ రావు తడబడినట్లు స్పష్టంగా అర్థమవుతోందని శ్రీహరి పేర్కొన్నారు. 100

టీఎంసీల నీరు వృథాగా పోతుందన్న వార్తలు మీడియాలో వచ్చినట్లు తెలిపారు. ఈ అంశంపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. వచ్చే వారం కృష్ణ నదీ జలాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర బీజేపీ నేతలపై కూడా మంత్రి శ్రీహరి తీవ్ర విమర్శలు చేశారు. బీసీల పట్ల బీజేపీ అనుసరిస్తున్న వైఖరి మరోసారి బయటపడిందన్నారు. గతంలో బండి సంజయ్‌ను తొలగించి కిషన్ రెడ్డికి రాష్ట్ర అధ్యక్ష పదవిని అప్పగించిన తీరు ఈ విషయాన్ని స్పష్టంగా చూపుతుందని విమర్శించారు. కుల గణన సర్వే అనంతరం కూడా బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కవితకు కీలక పదవి ఇవ్వాలన్న సూచన చేస్తూ, రైల్ రోకో కార్యక్రమం చేపట్టేముందు పార్టీలో బీసీలకు ప్రాధాన్యత కలిగిన పదవి ఏర్పాటు చేయాలని అన్నారు.

# అందుబాటులోకి వచ్చిన రైలువన్ యాప్

### రైల్వే ప్రయాణికులకు అందుబాటులోకి సేవలు

న్యూఢిల్లీ,జులై 1:రైలు ప్రయాణీకులకు శుభవార్త. ఇక రైలు సేవలన్నీ ఒకే చోట పొందవచ్చు. సిఆర్ఐఎస్ 40వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సందర్భంగా రైల్వే మంత్రిత్వ శాఖ 'రైల్‌వన్' యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్‌ను మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ యాప్ ఆండ్రాయిడ్ ప్లే స్టోర్, ఐఓఎస్ యాప్ స్టోర్ రెండింటిలోనూ అందుబాటులో ఉంది. రైల్‌వన్ యాప్ అనేది ప్రయాణీకుల అన్ని ముఖ్యమైన సేవలకు ఒక-స్టాప్ వంటిది. ఈ యాప్ ద్వారా, ప్రయాణీకులు టిక్కెట్లు కొనడం, ? రిజర్డ్, అన్‌రిజర్డ్, ఎ÷-లాట్‌ఫామ్ టిక్కెట్లు, రైలు, పిఎన్ఆర్ ఎంక్వైరీ, జర్నీ ఎ÷-లానింగ్, రైలు సహాయ సేవలు, రైలులో భోజనం బుకింగ్, సరుకు రవాణా సంబంధిత విచారణలు కూడా ఇందులో అందుబాటులో ఉన్నాయి. ఈ యాప్ ప్రాథమిక లక్ష్యం మెరుగైన వినియోగదారు అనుభవాన్ని అందించడం, ఇది సరళమైన, స్పష్టమైన యూజర్ ఇంటర్‌ఫేస్ ద్వారా గ్రహించబడుతుంది. ఇది అన్ని సేవలను ఒకే చోట అనుసంధానించడమే కాకుండా, సేవల మధ్య సమగ్ర కనెక్టివిటీని కూడా అందిస్తుంది, వినియోగదారుకు భారతీయ రైల్వే సేవల సమగ్ర ప్యాకేజీని అందిస్తుంది. ఈ యాప్ ప్రత్యేక లక్షణం సింగిల్ సైన్-ఆన్. ఇది వినియోగదారులు బహుళ పాస్‌వర్డ్‌లను గుర్తుంచుకోవాల్సిన అవసరాన్ని తొలగిస్తుంది. రైల్‌వన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసిన తర్వాత, రైల్‌కనెక్ట్ , యుటిఎస్ ఆన్ మొబైల్ యాప్ ప్రస్తుత యూజర్ ఐడిని ఉపయోగించి లాగిన్ చేయవచ్చు. వినియోగదారులు వేర్వేరు సేవల కోసం ప్రత్యేక యాప్‌లను కలిగి ఉండనవసరం లేదు కాబట్టి ఇది పరికరంలో నిల్వను ఆదా చేస్తుంది. ఈ యాప్ రైల్వే ఇ-వాలెట్ సౌకర్యంతో కూడా వస్తుంది. సంఖ్యా ఎంపిన్, బయోమెట్రిక్ లాగిన్ వంటి సులభమైన లాగిన్ ఫీచర్లు కూడా

అందించబడ్డాయి. కొత్త వినియోగదారుల కోసం, రిజిస్ట్రేషన్ కనీస సమాచారంతో జరుగుతుంది, ఇది రిజిస్ట్రేషన్ పక్రియను సులభతరం చేస్తుంది. వేగవంతం చేస్తుంది. విచారణలు మాత్రమే చేసే వినియోగదారులు మొబైల్ నంబర్ , ఓటిపి ఉపయోగించి అతిథి లాగిన్‌ని ఉపయోగించి కూడా లాగిన్ అవ్వవచ్చు.

# కొన్ని వస్తువులపై జిఎస్టీ భారం తగ్గింపు

### ప్రభుత్వ యోచనలో ఉన్నట్లు సమాచారం




న్యూఢిల్లీ,జులై2: ఈ ఏడాది ఆదాయ పన్నుల రాయితీల రూపంలో మధ్యతరగతి వర్గానికి ఉపశమనం కల్పించిన కేంద్ర ప్రభుత్వం మరో చర్యకు సిద్ధమవుతోంది. మధ్యతరగతి, తక్కువ ఆదాయ కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని వస్తు సేవల పన్ను(జీఎస్‌టీ) తగ్గించాలని భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 12 శాతం జీఎస్టీ స్లాబ్‌ను పూర్తిగా తొలగించం లేదా ప్రస్తుతం 12 శాతం పన్ను విధించబడుతున్న అనేక వస్తువులను దిగువన 5 శాతంలోకి తిరిగి చేర్చడం వంటి వాటి గురించి కేంద్రం ఆలోచిస్తోంది. ఈ అరేంజ్మెంట్ మధ్యతరగతి, ఆర్థికంగా బలహీన వర్గాలు ఉపయోగించే టూత్‌పేస్ట్, టూత్ పౌడర్, డుగులు, కుట్టు యంత్రాలు, ప్రెషర్ కుక్కర్లు మరియు వంటగది పాత్రలు, ఎలక్ట్రిక్ ఐరన్‌లు, గీజర్‌లు, చిన్న సామర్థ్యం గల వాషింగ్ మెషీన్లు, సైకిళు ్ల, రూ. 1,000 కంటే ఎక్కువ ధర కలిగిన రెడీమేడ్ దుస్తులు, రూ. 500 నుండి రూ. 1,000 మధ్య ధర కలిగిన పాదరక్షలు, స్టేషనరీ వస్తువులు, టీకాలు, సిరామిక్ టైల్స్, వ్యవసాయ ఉపకరణాలు వంటి వాటి ధరలు తగ్గే అవకాశం ఉంది. మార్పులు అమలు చేయబడితే ఈ వస్తువులు చాలా వరకు తక్కువ ధరలకు వస్తాయి. మరోవైపు, ప్రభుత్వం సరళీకృతమైన, సులభంగా పాటించే జీఎస్టీని కూడా పరిశీలిస్తోంది. అయితే, ఈ చర్యల వల్ల ప్రభుత్వంపై రూ. 40,000 కోట్ల

నుంచి రూ. 50,000 కోట్ల వరకు భారాన్ని మోపుతుందని తెలుస్తోంది. అయితే, వినియోగం పెరిగితే జీఎస్టీ వసూల్లు పెరుగుతాయని కేంద్రం నమ్ముతోంది. మరోవైపు, కేంద్రం ఈ చర్యలకు ఒప్పుకున్నా రాష్ట్రాలు ఏ విధంగా భావిస్తాయనేది చూడాలి. ఉ÷ కింద, రేటు మార్పులకు ఉ÷ కౌన్సిల్ నుండి ఆమోదం అవసరం. ఇప్పటి వరకు జీఎస్టీ కౌన్సిల్ చరిత్రలో ఒకసారి మాత్రమే ఓటింగ్ జరిగింది. ప్రతీ నిర్ణయం కూడా ఏకాభిప్రాయం ప్రకారమే తీసుకుంది. ఈ నెల చివర్లో జరిగే 56వ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వస్తుందని భావిస్తున్నారు.

# వరుస గుండెపోటు మరణాలు

### కోవిడ్ వ్యాక్సినలతో సంబంధం లేదు

### పరిశోధనల వివరాలు వెల్లడించి ఆరోగ్య మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ,జులై2: కరోనా మహమ్మారి తర్వాత దేశంలో ఆకస్మిక మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా 40 ఏళ్ల లోపు వారు కూడా కార్డియాక్ అరెస్ట్‌తో ప్రాణాలు కోల్పోతుండటం కలవరపెడుతోంది. కర్నాటక లోని హసన్ జిల్లాలో వరుస గుండెపోటు మరణాలపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్, ఎయిమ్స్ వంటి సంస్థలు దీనిపై పరిశోధనలు చేపట్టి కీలక విషయాలు వెల్లడించాయి. ఈ మరణాలకు, కొవిడ్ వ్యాక్సిన్లతోఎలాంటి సంబంధం లేదని తమ అధ్యయనాల్లో తేలినట్లు స్పష్టం చేశాయి. మునుపటి అనారోగ్య సమస్యల ప్రభావమే ఆయా వ్యక్తుల మరణాల్లో కీలక అంశమని పేర్కొన్నాయి. ఈమేరకు అధ్యయనాల నివేదికలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించింది. జన్యుపరమైన సమస్యలు, జీవన శైలి, మునపటి అనారోగ్యాలు.. ఇలా ఏవైనా కావొచ్చు' అని అధ్యయనాల్లో తెలిపాయి. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలే కారణమంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, తప్పుదోవ పట్టించేవేనని పునరుద్ఘాటించాయి. ఆధారాల్లేకుండా చేసే ఇలాంటి ప్రచారాలు వ్యాక్సిన్లపై విశ్వసనీయతను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తంచేశాయి. కొవిడ్ మహమ్మారి సమయంలో ఈ టీకాల వల్లే ఎంతోమంది ప్రాణాలు నిలిచాయని గుర్తుచేశాయి. 18-45 ఏళ్ల వయసు వారిలో ఆకస్మిక మరణాలు సంభవించడంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ), ఎయిమ్స్ పరిశోధనలు చేశాయి. 2023 మే-ఆగస్టు మధ్య 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని పలు ఆసుపత్రుల్లో సర్వే చేశాయి. ఆరోగ్యంగా కన్పించినప్పటికీ 2021 అక్టోబరు నుంచి 2023 మార్చి మధ్య ఉన్నట్టుండి మరణించిన వారి డేటాను పరిశీలించాయి. వీటిని అధ్యయనం చేసిన తర్వాత.. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదని గుర్తించినట్లు ఆయా సంస్థలు వెల్లడించాయి.

'భారత్‌లో కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితం, సమర్థవంతమైనవి. వీటివల్ల దుష్ప్రభావాలు చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే కన్పించాయి. గుండె సంబంధిత ఆకస్మిక మరణాలకు అనేక కారణాలు ఉన్నాయి.



# నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు...







## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

## రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల..

ఖమ్మం) స్టాఫ్ రిపోర్టర్ జూలై 2 (అక్షరంన్యూస్)

నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ
ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

మంత్రివర్యులు బుధవారం రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని నందు 80 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, 4 కోట్ల 95 లక్షలతో చిమ్మపూడి నుండి పండితాపురం సంత వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కోటి 50 లక్షలతో చిమ్మపూడి నుండి మంచుకొండ వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామంలో గుడిసెల్లో ఉండే నిరుపేదలను మొదటి విడత క్రింద ఎంపిక
చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, ఎదుగుదలను నిరంతరం మానిటరింగ్ చేయాలని, పెండింగ్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.

దశల వారీగా ఊరిలో పూరి గుడిసే లేకుండా అర్హులందరికీ ఇండ్లు అందించాలని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 25 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 9 వేల కోట్ల రైతు భరోసా, 33 కోట్లతో చేనేత రుణమాఫీ చేశామని అన్నారు.

గతంలో చిమ్మపూడి గ్రామానికి రోడ్డు లేదని, ప్రస్తుతం అటువంటి మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశానని అన్నారు. ప్రజల పిల్లలు చదువుకునేందుకు రఘునాథపాలెం

అవుతున్నాయని, విద్య ద్వారానే పేదరికం దూరం అవుతుందని, పిల్లలకు తప్పనిసరిగా చదువు చెప్పించాలని అన్నారు. బుగ్గ వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా కార్యాచరణ చేపట్టామని అన్నారు.

గ్రామాలు పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలని, అందరూ సంతోషంగా, ఆనందంగా వుండాలని మంత్రి అన్నారు. సమస్యలు ఒక్కొక్కటిగా అన్నిటినీ పూర్తి చేస్తామన్నారు. పేదలకు, రైతులకు, భవిష్యత్తులో పిల్లలకు ఏం కావాలి ఆలోచించుకొని మంచి కార్యక్రమాలు చేపట్టి, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. కుల, మత, రాజకీయలకతీతంగా అందరూ సామరస్యంగా వుండాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ఆర్డీఓ నరసింహా రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని ప్రారంభం చేసిన... నున్నా నాగేశ్వరరావు, మిక్కిలినేని నరేందర్...





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 2 (అక్షరంన్యూస్)**

ఖమ్మం స్థానిక సహకార నగర నందు గాయత్రీ మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ పునరావస కేంద్రాన్ని ఖమ్మం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు , ప్రముఖులు మిక్కిలినేని నరేందర్ ప్రారంభించారు. వారు జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం వారు మాట్లాడుతూ
ఈ సమాజంలో మానసికంగా దివ్యాంగులు పట్ల చిన్నచూపు తగదు అని, వారికి మానసిక పరిపక్వత చెందే విధంగా చూడవలసిన బాధ్యత ఈ సమాజంపై వుంది అని తెలిపారు.
వారికి విద్య నేర్పడం, వారు పని వారు చేసుకునే విధంగా వారిని తయారు చేసే బాధ్యత అందరి మీద వుంది అని తెలిపారు. గాయత్రి పునరావాస కేంద్రంలో వారికి తగిన సౌకర్యాలు కల్పించి అన్ని రంగాల్లో వారికి అవకాశం వచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు భీమవరపు పుల్లారావు , సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సత్తెనపల్లి శ్రీనివాసరావు, ఎన్ పి ఆర్ డి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నాగరాజు, .మరియు సంస్థ అధ్యక్షులు చట్టు నందిని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల వేగం దాటితే జరిమానా తప్పదు



## రఘుసాథపల్లి సీఐ శ్రీనివాస రెడ్డి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూలై 02: నేషనల్ హైవేపై ప్రయాణించే వాహనాల వేగం వంద దాటితే వాహనదారులకు జరిమానా తప్పదని రఘునాథపల్లి సిఐ ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా నేషనల్ హైవేపై వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన స్పీడ్ గన్ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వాహనాలను అతి వేగంగా నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబ సభ్యులకు క్షోభ మిగుల్చవద్దని. వేగానికన్న ప్రాణం మిన్న అని గుర్తించుకుని అందుకు అనుగుణంగా వాహనదారులు ప్రవర్తిం చాల్సిన అవశ్యకత గురించి వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చేపట్టిన చర్యలకు ప్రజల నుండి సంపూర్ణ సహకారం అవసరమని, వాహనాల వేగం వందకు మించితే జరిమానాతో పాటు చట్టపరంగా శిక్ష తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ డి.నరేష్ పోలీస్ సిబ్బంది కుమారస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగాలను ధ్వంసం చేయడమే మోడీ టార్గెట్....

## పెంచిన రైల్వే ఛార్జీలు తగ్గించాలి.. నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 2 (అక్షరంన్యూస్)**

పెంచిన రైల్వే చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద నిరసన తెలియజేసి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ గత 11 సంవత్సరాల కాలంలో లాభాలను ఆర్జించే ప్రభుత్వ రంగ సంస్థలను తన మిత్రులు అంబానీ అదానీ లకు కారుచౌకగా కట్టబెట్టే పనిలో దేశ ప్రధాని బిజీ గా ఉన్నారు అని నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. ఇప్పుడు మోడీ చూపు లక్షల కోట్లు విలువ చేసే రైల్వే ఆస్తులపై పడింది అని, రైల్వే స్టేషన్ లను, ట్రైన్ లను అదానీ కంపెనీ కు ఇస్తున్నారు అని ఆరోపించారు.
పేద, మధ్యతరగతి, కుటుంబాలు ఎక్కువగా ప్రయాణించే రైల్వే ఛార్జీలను పెంచి, ప్రయాణికులను ఆర్థికంగా దెబ్బ తీయడమే కాకుండా, వారి ప్రయాణాలకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక భారాన్ని మోపిందని అన్నారు. వెంటనే పెంచిన రైల్వే చార్జీలను తగ్గించి ప్రయాణికులపై భారం పడకుండా చూడాలన్నారు. ఇప్పటికే. పెరిగిపోయిన నిత్యవసర ధరలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే, ఇప్పుడు ప్రతి కిలోమీటర్ పై రైల్వే చార్జీలను పెంచడం, సామాన్య ప్రజలకు ఎంతో భారంగా మారిందని అన్నారు. ప్రయాణికులు వెహికల్స్ పెట్టుకునే రైల్వే పార్కు చార్జీలను కూడా అధికంగా పెంచి, వారి వద్ద నుండి ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తున్నారని, ప్రజలకు ఇబ్బందిగా ఉండే ఇటువంటి అధిక భారాలను ప్రభుత్వం వెంటనే తగ్గించక పోతే రానున్న కాలంలో ప్రజల పక్షాన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి
వై విక్రమ్, నాయకులు ఎం ఏ జబ్బార్ , డి.తిరుపతిరావు, ఎన్. నవీన్ రెడ్డి, బి సుదర్శన్, భుక్యా శ్రీనువాసురావు, బి.ఉపేందర్ , ఎస్ కె నాగులు మీరా, పి. నాగ సులోచన తదితరులు పాల్గొన్నారు

# రామగుండం పోలీస్ కమిషనరేట్ లో కాళేశ్వరం జోన్ స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్

## నైపుణ్యం, సామర్థ్యం, ప్రతిభ గుర్తించడానికే పోలీస్ డ్యూటీ మీట్

## నేరా దర్యాప్తు లో మరింత శాస్త్రీయత: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,








జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
పోలీసు వృత్తిలో మరింత నైపుణ్యం, సామర్థ్యం, ప్రతిభ పెంపొందించుకునేందుకు 'పోలీసు డ్యూటీ మీట్' నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ జూలై నెలలో వరంగల్ లో నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా గౌరవ డిజిపి ఆదేశాల మేరకు కాళేశ్వరం జోన్ పరిధిలోని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి మంచిర్యాల్ జోన్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లా పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి రామగుండం పోలీస్ కమిషనరేట్ లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... విధుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేర దర్యాప్తులో మరింత శాస్త్రీయత సాధించే దిశగా అవ గాహన కల్పించారు. సీపీ మాట్లాడుతూ, -క్షేత్రస్థాయిలో నేర విచారణకు ఎదురయ్యే అంశాలకు సంబంధించి విధులపై ప్రదర్శన చేయడం ద్వారా మెలకువలు నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర రెండవ తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ నిర్వహించడం జరుగుతుందని ఈరోజు కాళేశ్వరం జోన్ పరిధిలోని అధికారులకు మరియు సిబ్బంది కి లి1. సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్లి లో ఫారెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, వ్రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్ ఓరల్ టెస్ట్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్ లి2.యాంటి సబాటేజ్ చెక్లి ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, లి3. కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్లి లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ, లి4. డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్లి ఈవెంట్ లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ , నార్కోటిక్స్, సెర్చ్ మరియు పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించడం జరుగుతుంది. ఇందులో ప్రతిభ కనబరిచిన వారు ఈ నెలలో వరంగల్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

?? సైంటిఫిక్ ఇన్వేస్టిగేషన్, ఫింగర్ ప్రింట్ ఇన్వేస్టిగేషన్ కోసం సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు అదేవిధంగా పోలీసు నైపుణ్యాలను ప్రదర్శించడానికి, సంక్లిష్టమైన కేసులు పరిష్కరించడానికి, ఆలోచనలను మార్పిడి పోలీసుల చేసుకోవడానికి, వృత్తిపరమైన పనితీరు యొక్క సామర్థ్యం మరియు మెరుగుదలకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు. ప్రతిభ చూపిన వారికి రాష్ట్రా, జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ కు వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం, ప్రోత్సహం లభిస్తుందని అన్నారు. పోలీస్ డ్యూటీ మీట్లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని ఇక్కడ ఎంపికై కాళేశ్వరం జోన్ తరపున మరియు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి రామగుండం కమిషనరేట్ కు, కాళేశ్వరం జోన్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు



ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, గోదావరిఖని ఏసిపి రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ ఏ ఆర్ ఏసీపీలు ప్రతాప్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, సిసిఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, ఆర్ ఐ లు దామోదర్, వామనమూర్తి, మల్లేశం, శ్రీనివాస్ లు, కమీషనరేట్ పరిధి, కొమురంభీమ్ ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లా ల పోలీసు అధికారులు, సిబ్బంది, బీడి టీం, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## "మట్టి చేతుల్లో - దేశ ప్రేమ హృదయాల్లో": గోదావరిఖనిలో సీ.ఐ.ఓ పర్యావరణోద్యమం ప్రారంభం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
: "ప్రతి భారతీయుడు ఒక్క చెట్టు నాటాలి" అనే పిలుపుతో జమాత్ ఏ ఇస్లామీ హింద్ ఉపాధ్యక్షుడు ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ బుధవారం గోదావరిఖని ప్రెస్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చిన్నారుల అభివృద్ధి కోసం చిల్డ్రన్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ జూన్ 25 నుండి జూలై 25 వరకు "మట్టి చేతుల్లో – దేశ ప్రేమ హృదయాల్లో" అనే నినాదంతో దేశవ్యాప్తంగా పర్యావరణ సంరక్షణ ఉద్యమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా 10 లక్షల మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను చిన్నారులకే అప్పగించడం లక్ష్యంగా పెట్టుకుంది. పర్యావరణ ప్రేమ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలను చిన్నారుల్లో నెలకొల్పే ప్రయత్నమిది అని ఆయన పేర్కొన్నారు. "భూమి వేడెక్కుతోంది, చెట్లు నరికేస్తున్నారు, గాలి శుద్ధంగా లేదు %-% భవిష్యత్ తరాల కోసం ప్రకృతిని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని అన్నారు.

సీ.ఐ.ఓ సభ్యులు %-% సయదా రుమానా, అతీఖ్ అహ్మద్, అఖీమ్ అహ్మద్, ఫహీమా, ఆయేషా, ఫాజిల్ అహ్మద్ ఖాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక జమాత్ అధిక???లు, మదర్సాలు, మసీదులు, పాఠశాలలు, పార్కులు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద మొక్కలు నాటి, చిన్నారులతో కలసి భవిష్యత్ కోసం ఈ ఉద్యమాన్ని విస్తరించాలని పిలుపునిచ్చారు.




ఈ సందర్భంగా చిన్నారుల కోసం డ్రాయింగ్, క్విజ్, ప్రసంగ పోటీలు, ప్రదర్శనలు నిర్వహించనున్నట్టు తెలిపారు. "ఈ భూమిపై మనం నిజమైన హీరోలు కావాలంటే మొక్కలు నాటడం మొదలు పెట్టాలి" అని ఖాజీ ఇస్మాయిల్ అన్నారు.

## ఖమ్మం లో కాంగ్రెస్ పార్టీ సన్నాహాక సమావేశంలో పాల్గొన్న ...తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 2/ తల్లాడ (అక్షరంన్యూస్)**

సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ఆదేశానుసారం ఖమ్మంలో సంజీవరెడ్డి కాంగ్రెస్ భవన్ నందు జరిగిన కాంగ్రెస్ పార్టీ యొక్క సన్నాహక సమావేశంలో సత్తుపల్లి నియోజకవర్గ ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొని వారు మాట్లాడుతూ జూలై 4వ తారీఖున హైదరాబాద్ నందు ఎల్బీ స్టేడియంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది అని ఈ సభకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్నారని ఈ
సభను విజయవంతానికి అంతా సమిష్టిగా కృషి చేయాలని మల్లికార్జున ఖర్గే యొక్క సందేశాన్ని ప్రజలందరికీ చేరవేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు..ఈ సభకి సత్తుపల్లి నియోజకవర్గం నుంచి భారీగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ పెద్ద ఎత్తున బయలుదేరి రావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఈ సభ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దైద రవీందర్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి ,
ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, వేంసూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేసర చంద్రశేఖర్ రెడ్డి, సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



శివ వేణు గారు, గాదే చెన్నారావు, భూక్య అంజయ్య, మరియు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టీ బాదుడుపై నోరు మెదపని చంద్రబాబు

జిఎస్టీ ఏ ముహూర్తాన వచ్చి చేరిందో కానీ ప్రజల నడ్డి విరుస్తోంది. ఎంతగా అంటే ఏది కొన్నా దానిపై అధిక మోతాదులో పన్నులకే సరిపోతోంది. చివరకు మనం ఆరోగ్యం కోసం తీసుకున్న ఇన్సూరెన్స్, సేవింగ్స్ కోసం తీసుకున్న జీవితభీమాలపైనా జిఎస్టీ తప్పడం లేదు. 12 నుంచి 18శాతం ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. ఎన్‌డిఎ కూటమిలో ఉన్న టిడిపి, నితీశ్ కుమార్ పార్టీలతో సహా ఇతర చిల్లర పార్టీలు కూడా దీనిపై మోడీని నిలదీయడం లేదు. ప్రజలు పడుతున్న బాధలకన్నా ఆదాయం సమకూరడమే వారికి ముఖ్యమయ్యింది. ఎందుకంటే జిఎస్టీ ఎంత వసూలు అయితే అందులో సగం రాష్ట్రాలకు వెళుతుంది. దీంతో పెన్షన్లు, కిలో రూపాయి బియ్యం ఇవ్వడం వంటివి అలవాటు చేసుకున్నారు. పెన్షన్ల పంపిణీకి స్వయంగా సిఎం చంద్రబాబు వెళ్లడం, పెద్దపెద్ద మీటింగ్‌లు పెట్టడం, చెక్కులు అందించడం దారుణం కాక మరోటి కాదు. ప్రతినెలా ఇవి ఖాతాల్లో నమోదు అవుతాయి. వీటికోసం హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాలు వేసుకుని వెళ్లి చెక్కులు అందించడం దుబారా ఖర్చు కాక మరోటి కాదు. ఇంతగా దుబారా జరుగుతున్న ఎవ్వరూ నిలదీయడం లేదు. దుబారా పథకాలతో ఓట్లు దండుకునే ఎత్తులు తప్ప రాజకీయ నాయకులకు దేశం, రాష్ట్ర, ప్రజల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకుండా పోయింది. దుబారాలపై పరస్పరం విమర్శలు చేసుకోవడం ఫ్యాషన్‌గా మారింది. ఇకపోతే క్వాంటమ్, పోలవరం, అమరావతి గురించి మాట్లాడుతున్న చంద్రబాబు జిఎస్టీ వడ్డింపులపై మాట్లాడడం లేదు. ఎందుకంటే మోడీకి కోపం తెప్పించే ఏ పనీచేయక పోవడమే ఉత్తమమని భావిస్తున్నారు. గతంలో మోడీతో పెట్టుకుని ఐదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న అనుభవం ఉంది. ఇకపోతే తాజా గాణాంకాల మేరకు రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు పెరిగాయి. ఈ ఏడాది జూన్‌లో రూ.2,591 కోట్ల నికర జీఎస్టీ వసూలైంది. 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి జూన్ నెలకు ఇదే అత్యధికం. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మొత్తం వసూలైన నికర జీఎస్టీ రూ.8,860 కోట్లు. గతేడాది జూన్‌లో వచ్చిన రూ.3,910 కోట్ల పన్ను ఆదాయం కంటే ఇది 6.58 శాతం ఎక్కువ. ఈ ఏడాది జూన్‌లో ఐజీఎస్టీ సెటిల్మెంట్ రూ.1,365 కోట్లు వచ్చింది. వృత్తి పన్ను రూ.29 కోట్ల నుంచి రూ.49 కోట్లకు పెరిగింది. లిక్కర్‌పై వ్యాట్ రూ.61 కోట్ల నుంచి రూ.86 కోట్లకు, పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ రూ.1,380 కోట్ల నుంచి రూ.1,435 కోట్లకు పెరిగింది. ఇవన్నీ బాబు లాంటి వారికి ఆనందం కలిగించేవే. ఎందుకంటే ఆదాయం వస్తే తమ వాటా కూడా వస్తుందన్న ఆనందం. అందుకే బాబు జిఎస్టీపై నోరు మోఎదపడం లేదు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాట్ స్థానంలో జీఎస్టీ పన్ను విధానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇది ప్రభుత్వానికి ఆదాయం పెరగటానికి తోడ్పడింది. గత పార్లమెంట్ సమావేశాల్లో ఇన్సూరెన్స్‌పై జీఎస్టీ తగ్గించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నిర్మలా సీతారామన్ ఈసడించుకున్నారు. నిజానికి ప్రజల సమస్యలను తెలుసుకునే బదులు ఎదురుదాడి చేశారు. అయితే ప్రస్తుతం మధ్యతరగతి భారతీయులకు అనుగుణంగా పన్ను రేట్లలో తగ్గింపును అందించ బోతున్నట్లు వెల్లడైంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం అనేక వస్తువుల ధరలను అధిక జీఎస్టీ బ్రాకెట్ నుంచి తక్కువ పన్నులకు మార్చాలని కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు వెల్లడైంది. ఇదే నిజమైతే దీనిపై చర్చ చేయాలి. ఏయే రంగాల్లో ప్రజలు బాధపడుతున్నారో గుర్తించాలి. రాష్ట్రాల సిఎంలతో చర్చించాలి. అయితే ప్రస్తుతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ఆదాయం కలిగిన ప్రజల కోసం జీఎస్టీ పన్నుల విషయంలో కూడా పెద్ద మార్పులకు కేంద్రం




శ్రీకారం చుడుతోందని సమాచారం. దీనికింద 12 శాతం కింద ఉన్న అనేక వస్తువులపై పన్నును 5 శాతానికి తగ్గించనున్నట్లు వెల్లడైంది. నిజంగా ఇలాంటి
ఆలోచన ఉంటే అనేక రంగాలపై పన్ను శాతాన్ని అత్యదికంగా 5శాతానికి తగ్గిస్తే మేలు. ఇకపోతే పన్నుల్లో హేతుబద్ధత లేకపోవడం వల్ల చిన్న,మధ్యతరగి ప్రజలు, కంపెనీలు జిఎస్టీ కట్టుకోలేక దివాళా తీస్తున్నారు. వస్తువలపై డబుల్ డబుల్ పన్నులు పడుతున్నాయి. ఉప్పులు, పప్పులపై జిఎస్టీ పడ్డాక కూడా ఇడ్లీ దోశలపై పన్నులు వాయిస్తున్నారు. మధ్యతరగతి ప్రజలు హోటల్‌కు వెళ్లి టిఫిన్ చేయలేని దుస్థితి నెలకొంది. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ప్రధాని మోడీ చెబుతున్నట్లుగా 2047 నాటికి దేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే విద్యారంగం, వ్యవసాయరంగం కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. అత్యధిక అక్షరాస్యత వున్న కేరళ తలసరి ఆదాయం దేశంలో మొదటి స్థానంలో వుంది. తర్వాత స్థానాల్లో తమిళనాడు, తెలంగాణ వున్నాయి. బీహార్ తలసరి ఆదాయం అతి తక్కువగా వుండడానికి అక్షరాస్యత కూడా ముఖ్య కారణమన్నారు. ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలన్నింటికి నిధుల కేటాయింపులు తగ్గిపోతున్నాయి. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలను రాజకీయ ప్రచారం కోసం వాడుకుంటున్నారు. ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ సేవలు కుదించుకుపోయాయి. పేద, మధ్య తరగతి వారికి వచ్చే అరకొర ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. వీటిపై పన్నులు అంటే జిఎస్టీ వసూళ్లు దారుణంగా ఉన్నాయి. ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు. పేదరికం లేని సమాజం కోసం ప్రణాళికలు అమలు చేయడం లేదు.

# బీహార్‌లో బూత్‌స్థాయి ఏజెంట్ల పెంపు

### ఆందోళనలు రాకుండా ముందే చర్యలు

### నివాసం ఉన్న చోటే ఓటు ఉండాలని ఆదేశాం

న్యూఢిల్లీ,జులై2: బీహార్‌లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్) కోసం బూత్ స్థాయి ఏజెంట్ల (బిఎల్‌ఎ)ను పెంచాలని ఎన్నికల కమిషన్ బుధవారం ఆదేశించింది. తర్వాత ఆందోళనలు లేవనెత్తకుండా ముందుగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రణాళిక ప్రకారం సజావుగా కొనసాగుతోందని, జూన్ 24న జారీ చేసిన ఆదేశాలను పాటిస్తోందని ఇసి పేర్కొంది. ఎస్‌ఐఆర్ ప్రక్రియ గురించి రాజకీయ పార్టీలతో బుధవారం జరగాల్సిన సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఇసి వర్గాలు తెలిపాయి. భారీ కసరత్తులో సుమారు లక్షమంది శిక్షణ పొందిన బూత్ లెవల్ అధికారులు, 243 మంది ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, 38 జిల్లా, ఎన్నికల అధికారులు, 9 డివిజన్‌ల కమిషనర్లు,బీహార్ ప్రధాన ఎన్నికల అధికారి సమన్వయంతో లక్షమంది వాలంటీర్లు పాల్గంటారు. ఇసిఐ ద్వారా నమోదు చేసిన గుర్తింపుపొందిన జాతీయ, రాష్ట్రీయ రాజకీయ పార్టీలు ఇప్పటికే పోలింగ్ స్టేషన్లలో 1.5లక్షలకు పైగా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకున్నప్పటికీ, పార్టీలు అదనపు బిఎల్‌ఎలను నియమించడానికి సమయం ఉందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. తర్వాత ఫిర్యాదు చేయడం కన్నా

ముందుగానే ఎక్కువ మంది బిఎల్‌ఎలను నియమించాలని ఇసి వర్గాలు తెలిపాయి. ఇదిలావుంటే
ప్రజలు తాము ఎక్కడ నివాసం ఉంటున్నారో అక్కడే ఓటర్లుగా నమోదు చేసుకోవాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు. తమకు సొంత ఇల్లు వేరే చోట ఉందని అక్కడ ఓటరుగా నమోదు చేసుకోకూడదన్నారు. బిహార్‌లో ఓటర్ల జాబితాలను ప్రత్యేకంగా ముమ్మర తనిఖీ చేస్తున్ననేపథ్యంలో ఆయన ఈమేరకు తెలిపారు. నివాసం ఉంటున్న చోటే ఓటు ఉండాలన్న నిబంధన పాటించాలని అన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ప్రజలు తాము ఏ అసెంబ్లీ నియోజకవర్గంలో నివాసం ఉంటున్నారో అక్కడ మాత్రమే ఓటుహక్కు పొందాలని తనను కలిసిన బూత్ స్థాయి అధికారులకు సీఈసీ వివరించారు. ఢిల్లీలో నివాసం ఉంటూ పట్నాలో ఇల్లు ఉందని అక్కడ ఓటుహక్కు పొందలేరని పేర్కొన్నారు. ప్రజలు తాము వలస వెళ్లిన చోట ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, కాని పాత నియోజకవర్గంలో ఓటరు కార్డును ఉంచుకోవడం శిక్షార్హమైన నేరమని ఈసీ అధికారులు తెలిపారు.



## విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి




**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షర%శీ% న్యూస్)**
జూలై 02: విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని సోమయ్యకు 0టతండ గ్రామ పంచాయతీ పరిధిలో గల నక్కబొక్కలతండాలో బుధవారం చోటు చేసుకుంది. గుగులోతు బీక్యాకు చెందిన పాడి ఆవును తన వ్యవసాయ భూమి సమీపంలో మేపుతున్నాడు. ఈ క్రమంలో పక్కనే ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లిన పాడి ఆవు ప్రమాదశశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. పాడి ఆవు విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని బాధిత రైతు రోదిస్తు తెలిపారు. భాదిత రైతుకు ప్రభుత్వం తగిన ఆర్థికసాయం అందించి అదుకోవాలని తండావాసులు కోరుతున్నారు.

## భారీ వర్షాలపట్ల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలి..

### తల్లాడ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 2/తల్లాడ (అక్షరంన్యూస్)**



రాబోయే రెండు మూడు రోజుల పాటు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపిందని కావున సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ప్రజలకు సూచించారు. ప్రజలు ఎవరైనా సరే అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు కావాల్సిన ఏర్పాట్లను సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ఏదైనా ఇబ్బందులు ఉంటే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితిని అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను కోరారు.

## యలమర్తి లూర్దు కు ఇందిరమ్మ ఇళ్ల పట్టాను అందజేసిన..తల్లాడ బ్లాక్ కాంగ్రెస్ ర్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 2/ తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ పంచాయతీ కార్యాలయం నందు తల్లాడ పట్టణ చెందిన యలమర్తి లూర్దు కు ఇందిరమ్మ ఇళ్ల పట్టాను తల్లాడ బ్లాక్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి . అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ పట్టా లబ్ధిదారు లూర్దు మాట్లాడుతూ తనకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ కి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## డిమాండ్‌కు అనుగుణంగా పంటలకు ప్రోత్సాహం ఏదీ

### వ్యవసాయానుబంధ రంగాలకు దక్కని ఊరట

### నిపుణుల సలహాలు పట్టించుకోని పాలకులు

న్యూఢిల్లీ,జులై2: దేశంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయ లేనంతకాలం ఈ దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహించాలి. వ్యవసాయ దిగుబడులను తగ్గించి, ఎగుమతులను పెంచుకోవాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు. అయినా ఇటువైపు పాలకులు దృష్టి సారించడం లేదు. వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురి కావడంతో ఆహారభద్రత కూడా లేకుండా పోతున్నది. ఈ క్రమంలో వ్యవసాయాన్ని బలోపేతం చేస్తు తప్ప దేశం ఆర్థికంగా అభివృద్ధి సాధించలేదు. నదుల అనుసంధానం జరగడం లేదు. పూర్తి విద్యుత్ ఉత్పత్తి దిశగా పెట్టబడులు రావడం లేదు. మన దేశం అభివృద్ధి సాధించాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండాలని మోడీ ప్రకటించారు. అధికారంలోకి
వచ్చిన కొత్తలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి, రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తానన్న మోడీ హామీ పదేళ్లయినా అమలు కావడం లేదు. దేశ జనాభాలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయినా ఈ రంగాన్ని పైకి తీసుకుని రావడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం జరగడం లేదు. పప్పుల ధరలు పెరుగుతున్నా, మనదేశంలో పప్పు పంటలను ప్రోత్సహించడం లేదు. నూనె ధరలు పెరుగుతున్నా, నూనెగింజల పంటలకు ప్రోత్సాహం దక్కడం లేదు. 2018-19 నాడు 7.8 శాతం అభివృద్ధితో వున్న వ్యవసాయరంగం 2024 మార్చి నాటికి 0.6 శాతానికి పడిపోయింది. వేగంగా దిగజారిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసి వుంది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. ఆహార సబ్సిడీకి రూ.7,082 కోట్లు తగ్గించేశారు. రానున్న రోజుల్లో ఎరువులు, పురుగు మందుల ధరలు మరింతగా పెరుగుతాయి. పంటల పెట్టుబడి సహాయం పెంచకుండా, కనీస మద్దతు ధర, ఉచిత బీమా అమలు చేయకుండా వ్యవసాయ సంక్షోభాన్ని బిజెపి ప్రభుత్వం మరింత తీవ్రం చేస్తున్నది. ఆహార సబ్సిడీ తగ్గించడంతో పేదలకు అందుతున్న రేషన్ సరుకుల కోటా తగ్గిపోతుంది. ఆకలి కేకలు పెరుగుతాయి. వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు కొంత ఊరటనిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత బడ్జెట్‌లో కేటాయించిన రూ.86 వేల కోట్లలో, ఇప్పటికే చేసిన పనులకు చెల్లించాల్సిన బకాయిలు 44,500 కోట్ల వరకు ఉన్నట్లు అంచనా. ఇంత తక్కువ డబ్బుతో కోట్ల మంది పేదలకు పనులు ఎలా కల్పిస్తారన్నది అర్థం కావడం లేదు. అన్నింటికి మించి ఉపాధి పనులను వ్యవసాయానికి అనుబంధిం చాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. దేశంలో వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే సామాన్యులకు తిండిగింజలు దొరకడం లేదు. అధిక ధరలతో సామాన్యులు ఉప్పులు, పప్పులు కొనుక్కోలేక పోతున్నారు. ఈ సమస్యలను పార్లమెంటు చర్చించదు. బయటా చర్చించడం లేదు. దీంతో ప్రధాన సమస్యలపై ప్రజల ఆవేదన పట్టించుకోవడం మానేశారు.

# మట్టి తరలింపు ద్వారా 2 కోట్ల 47 లక్షల99 వేల 500 ఆదాయం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### 5 మండలాలో 2 కోట్ల 44 లక్షలతో 23 అభివృద్ధి పనులు

### చెరువులలో మట్టి తరలింపు పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి జూలై -02 అక్షరం న్యూస్

మట్టి తరలింపు ద్వారా 2 కోట్ల 47 లక్షల 99 వేల500 ఆదాయం సంపాదించి సంబంధిత మండలాల్లో రోడ్లు పాఠశాలల అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. .పెద్దపల్లి జిల్లాలోని చెరువులలో నుంచి ఇప్పటి వరకు 9ేల 185 ట్రాక్టర్ ట్రిప్పుల మట్టి తరలింపు ద్వారా 2 కోట్ల 47 లక్షల 99 వేల 500 రూపాయల ఆదాయం లభించిందని అన్నారు. పెద్దపల్లి మండలంలోని చేతికుంట చెరువు, కల్వా చెరువు ద్వారా 330 ట్రాక్టర్ ట్రిప్పులు, సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామం షాంగై కుంట ద్వారా 71 ట్రాక్టర్ ట్రిప్పులు, శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామ చెరువు ద్వారా 1575 ట్రాక్టర్ ట్రిప్పులు, ఓదెల మండలం లోని కొలనూరు గ్రామంలోని అప్పమాయ చెరువు ద్వారా 2125 ట్రాక్టర్ ట్రిప్పులు, అలిమయ చెరువు ద్వారా 3713 ట్రాక్టర్ ట్రిప్పులు, పెందుర్తి గ్రామంలోని ఊర చెరువు ద్వారా 1191 ట్రాక్టర్ ట్రిప్పులు, మద్దని మండలం సూరాయిపల్లి గ్రామంలోని రెడ్డి చెరువు ద్వారా 180 టాక్టర్ ట్రిప్పులు మొత్తం 9185 ట్రాక్టర్ ట్రిప్పులు మట్టి తరలించమని అన్నారు. మట్టి తరలింపు ద్వారా లభించిన ఆదాయంలో 2 కోట్ల 44 లక్షల రూపాయలతో మంథని, ఓదెల, పెద్దపల్లి, శ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలంలో అంతర్గత సిసి రోడ్లు, ప్రభుత్వ పాఠశాల మరమ్మత్తు పనులకు, కేజీబీవీ లో అదనపు సౌకర్యం కల్పనకు వినియోగించడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# తిరుమల క్షేత్రంలో హుస్నాబాద్ పద్మావతి భజన మండలి వారిచే


# హరినామస్మరణ సంకీర్తనలు



హుస్నాబాద్/సిద్దిపేట జులై 02(అక్షరం న్యూస్)

తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి పిలుపు మేరకు హుస్నాబాద్ పట్టణానికి చెందిన పద్మావతి భజన మండలి సభ్యులు బుధవారం తిరుమలలోని అఖండ హరినామస్మరణ మందిరంలో ఉదయం 8 నుండి 10 గంటల వరకు మరియు రాత్రి 8 నుండి 10 గంటల వరకు తిరుమల క్షేత్రంలో స్వామివారి పేరున హరినామ స్మరణ సంకీర్తనలు, భజనలు, చేశారు.ఇట్టి కార్యక్రమం స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులను అలరింపజేసింది.ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు కాపర్తి జయ, వెల్ది శ్యామల, కొత్తపల్లి చంద్రకళ,మాశెట్టి రాణి,గడ్డం లక్ష్మి, పూదరి లక్ష్మి,వల్లబోజు పద్మ,రొడ్డ విజయ,చిదురుల నాగరాణి,తాడ మాధవి,సావుల శోభలు పాల్గొన్నారు

# పర్యావరణ్ కాంపిటీషన్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్



పెద్దపల్లి టౌన్ జూలై 02 అక్షరం న్యూస్

జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ ఎన్ఎస్పిసి 2025 పోస్టర్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావాల నుంచి రక్షణ కోసం విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడం అత్యంత అవసరమని మొక్కలు నాటడం నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేయడం వంటి పద్ధతులు ప్రతి విద్యార్థికి అలవాటవ్వాలిని పేర్కొన్నారు ఈ పోటీని హరిత్ ద వే ఆఫ్ లైఫ్ అనే నినాదంతో పర్యావరణ సంరక్షణ అనే ఉద్దేశంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు ఈనెల 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉంటాయనీ, కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో ఈ పోటీని నిర్వహిస్తున్నారని చెప్పారు ఫలితాలు ఆగస్టు 30న విడుదల విడుదల చేస్తామన్నారు. పోటీ ఐదు విభాగాలలో.. 1వ తరగతి నుండి 5వ తరగతి, 6వ తరగతి నుండి 8వ తరగతి, 9వ తరగతి నుండి 12వ తరగతి, డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు, ఇతరులు, సాధారణ పౌరులు పోటీలో పాల్గొనడానికి ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు ఈకో మిత్ర అనే మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయవచ్చన్నారు. హిందీ ఇంగ్లీష్ సహా అనేక భాషలలో క్విజ్ అందుబాటులో ఉంటుందని, మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న మీ సెల్ఫీని అప్లోడ్ చేయడం తప్పనిసరిగా ఉండాలన్నారు ప్రతి విద్యార్థికి పాల్గొన్నందుకు ఈ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యా సంస్థలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నట్లు తెలిపారు జిల్లాలోని అన్ని పాఠశాలలు కళాశాలలు ఈ పోటీలో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా విద్యాధికారి డి.మాధవి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం షేక్, జిల్లా జాతీయ హరితదళం కోఆర్డినేటర్ గూళ్ళ అంజన్ కుమార్, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ సిహెచ్. మల్లేష్, జిసిడివో కవిత ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

# రామగుండం నగరపాలక సంస్థలో నెల రోజుల్లో 746 ట్రేడ్ లైసెన్సుల జారి



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నిర్వహణకు అవసరమైన సాధారణ నిధులు సమకూర్చుకోవడానికి ఆస్తి పన్ను తరువాత ట్రేడ్ లైసెన్స్ ల ద్వారా వచ్చే ఆదాయ%శీ% పైనే రామగుండం నగర పాలక సంస్థ ఎక్కువగా దృష్టి సారిస్తున్నది. గడిచిన ఆర్థిక సంవత్సర%శీ% లో 3036 నెం అస్సెస్మెంట్లకు సంబందించి రూ 55.89 లక్షల డిమాండ్ ఉండగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అస్సెస్మెంట్ల సంఖ్య 3782 నెం కు అలాగే డిమాండ్ కూడా రూ 71.93 లక్షలకు పెరగడమే ఇందుకు నిదర్శనం. కాగా గడచిన ఆర్థిక సంవత్సరాంతానికి ట్రేడ్ లైసెన్స్ డిమాండ్ మొత్తంలో 72.16 శాతం వసూలు కాగా ఈ ఆర్థిక సంవత్సరం త్రై మాసికం లోపే 50 శాతానికి పైగా వసూలు కావడం జరిగింది.అంతేకాకుండా ప్రస్తుతం నిర్వహిస్తున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లపై ప్రత్యేక దృష్టి సారించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది. ప్రతి వ్యాపార సంస్థ డి-ఓ ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని అవగాహన ర్యాలీలు తరచుగా నిర్వహిం చడంతో పాటు ప్రతి రోజూ మున్సిపల్ బృందం వ్యాపారులను కలుస్తూ అవ గాహన కల్పిస్తూ ఏక కాలంలో కొత్త లైసెన్స్ లను కూడా జారీ చేస్తుండడంతో క్రమేపీ ట్రేడ్ లైసెన్స్ ల ద్వారా వచ్చే ఆదాయాన్ని నగర పాలక సంస్థ పెంచుకుంటున్నది. ఫలితంగా 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభమైన కేవలం నెల రోజుల వ్యవధిలో వ్యాపారుల నుండి స్పందన లభించి అదనంగా 746 కొత్త ట్రేడ్ లైసెన్స్ అస్సెస్ మెంట్లు నమోదు కావడం జరిగింది.ట్రేడ్ లైసెన్స్ కు సంబందించి ప్రత్యేక దృష్టి సారించాలని వార్డు అధికారులతో కార్యాలయంలో తరచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించి దినసరి లక్ష్యం కూడా విధిస్తుండడం సత్ఫలితాలి స్తున్నది. ట్రేడ్ లైసెన్స్ ల జారీ ప్రక్రియ పూర్తిగా ఆన్ లైన్ అయిపోయిన నేపధ్యంలో పరిపాలనా సౌలభ్యం కొరకు వార్డు అధికారులకు ట్యాబ్ లు కూడా పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది.

ప్రతి వ్యాపార సంస్థను డి - ఓ ట్రేడ్ లైసెన్స్ పరిధిలోకి తీసుకువచ్చి నగర పాలక సంస్థకు మెరుగైన ఆదాయం వచ్చేలా కృషి చేయడం జరుగుతున్నది. కాబట్టి డి అండ్ ట్రేడ్ లైసెన్స్ లు తీసుకొని , సకాలంలో రెన్యువల్ చేసుకొని నగర పాలక సంస్థకు వ్యాపార సంస్థల నిర్వాహకులు సహకరించాలని కోరుతున్నాము:

### పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్‌కు

# సిఐటియు సమ్మె నోటీసులు

### జులై 9 దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని ఆయా కార్మికులకు పిలుపు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 2 పెద్దపల్లి జిల్లా అక్షరం

ఎన్టిపిసి జ్యోతి నగర్ ప్రాంతంలోని పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్ యాజమాన్యాలకు బుధవారం జూలై 9, 2025న సమ్మె చేస్తారని సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ సమ్మె నోటీసులు అందించడం జరిగింది. అనంతరం పెట్రోల్ బంకులు, విశాల్ మెగా మార్ట్, మోర్ సూపర్ మార్కెట్ లో పనిచేస్తున్న కార్మికులకు కరపత్రాలు పంచి జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. కనీస వేతనాలు 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని, కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు ఉండాలని, ఎనిమిది గంటలు పని దినాన్ని అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ వంటి సంక్షేమ పథకాలను అందరికీ కార్మిక వర్గానికి వర్తింపజేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పారిశ్రామిక ప్రాంతంలోని కార్మిక వర్గం అంతా పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, జిల్లా కోశాధికారి ఎం రామాచారి, ఏరియా కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి కోరారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఉరి పోసుకొని ఆత్మహత్య



జ్యోతినగర్ ఎన్ టి పి సి జూలై 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఎన్టీపీసీ ఎస్సై టి.ఉదయ్‌కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం రామగుండం కార్పోరేషన్ పరిధి ఐదో డివిజన్ మల్కాపూర్ గ్రామంలో నివసిస్తున్న శ్రీరాముల రవి(44) అనే వ్యక్తి కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.మృతునికి ఒక కూతురు ఉన్నారు.

# గౌరవెల్లి రోడ్డు పై గుంతలు పూడ్చివేత. రవాణా శాఖ మంత్రికి ధన్యవాదాలు

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దాము



హుస్నాబాద్/సిద్దిపేట జులై 02(అక్షరం న్యూస్)

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో రోడ్డుపై ఏర్పడిన గుంతలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దాము మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ధరణి కాంట్రాక్టర్ తో మాట్లాడి గుంతలు పూడ్చి వేయించారు. ఈ సందర్భంగా దాము మాట్లాడుతూ త్వరలోనే గౌరవెల్లికి రహదారి రాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పాలనలో అక్కన్నపేట మండలం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న చెప్పాలని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో గౌరవెల్లి రిజర్వాయర్ కూడా పూర్తయిపోయి నియోజకవర్గం సస్యశ్యామలమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుంచం కనకయ్య, కార్యదర్శి నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో ప్రధాన రహదారిపై వర్షపు నీటిని పరిశీలించిన..

### - నేషనల్ హైవే అధికారులు..ఎంపీడీవో ఈవో



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /జూలై 2 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా తల్లాడలోని రింగ్ రోడ్డులో ప్రధాన రహదారిపై వర్షపు నీరు భారీగా నిల్వ ఉంటున్నాయి. దీంతో ఈ విషయాన్ని తల్లాడ మండల అధికారులు ఉన్నతాధికారులకు తెలియజేశారు. బుధవారం ఆ రహదారిని, నీరు నిల్వ ఉన్న ప్రదేశాన్ని నేషనల్ హైవే అధికారులు పరిశీలించారు. నేషనల్ హైవే సైట్ ఇంజనీర్ జి కిరణ్ పరిశీలించి మార్గదర్శకాలు చేశారు. రహదారిలో పారిశుద్ధ్యం ఉండటం వల్లే నీరు నిల్వ ఉంటుందనే అంచనాకు వచ్చారు. వాటిని తొలగిస్తే రహదారి పై నీరు నిలవకుండా పోతాయని పేర్కొన్నారు. వీటిని పరిశీలించేందుకు రేపో మాపో అధికారులు వచ్చి పరిశీలించి రోడ్డు మరమ్మతులు చేస్తారని పేర్కొన్నారు. ఎంపీడీవో సురేష్ బాబు, తల్లాడ పంచాయతీ ఈవో కృష్ణారావు ఉన్నారు.

# జంగాలపల్లి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తాం... ఎమ్మెల్యే మక్కా సింగ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జంఘాల పల్లిలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్దిదారులకు అన్ని రకాల మౌళిక వసతులు త్వరలోనే అందుబాటులోకి తీసుకు వస్తామని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు రూ 3 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో సెప్టిక్ ట్యాంక్ , సీవరేజ్ పైప్ లైన్ తో పాటు మరో రూ 3 కోట్ల 10 లక్షల అంచనా వ్యయంతో మంచి నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు జంఘాల పల్లిలో బుధవారం ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ జంఘాల పల్లిలో నిర్మించిన 2 బి హెచ్ కె ఇండ్లు మౌళిక వసతుల కొరతతో నివాసయోగ్యంగా లేవని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళిన వెంటనే ఆయన స్పందించి వసతులు కల్పించడానికి రూ 10 కోట్ల రూపాయలు మంజూరు చేశారని అన్నారు. ఈ నిధులతో ప్రదాన రహదారి నుండి 2 బి హెచ్ కె కాలనీ కి చేరుకోవడానికి అనుసంధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులు , మంచినీటి సౌకర్యం , విద్యుత్ , వీధి దీపాలు , డ్రైనేజ్ తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. పేద వారికి అన్యాయం జరగవద్దనే కాంక్షతో గత ప్రభుత్వ హయాంలో ఎంపిక చేసిన లబ్దిదారులను మార్చకుండా వారికే ఈ ఇండ్లను డ్రా ద్వారా కేటాయించడం జరిగిందని అన్నారు. అభివృద్ధి పనులు పూర్తయిన వెంటనే సంబందిత మంత్రులను ఆహ్వానించి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అందరం కలిసి పండుగలా జరుపుకుందామని అన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ , సూపరింటెండింగ్ ఇంజనీర్ శివానంద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , గృహ నిర్మాణ విభాగం అధికారులు, తాజా మాజీ కార్పొరేటర్లు పాత పెళ్లి ఎల్లయ్య మహంకాళి



# విద్యాలయాల్లో పిల్లలకు గుణాత్మక మైన బోధన అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం సైకిల్స్ ఏర్పాటు**

**ఎలిగేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తాన్ పూర్ లో ప్రారంభించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై -02 అక్షరం న్యూస్**

విద్యాలయాల్లో పిల్లలకు గుణాత్మకమైన బోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.బుధవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ఎలిగేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తాన్ పూర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తాన్ పూర్ గ్రామం మాజీ సర్పంచ్ కీ.శే .తానిపర్తి కాంతారావు జ్ఞాపకార్థం వారి 6 కుమారులు పాఠశాలకు అందించిన దాదాపు 5 లక్షల రూపాయల విలువ గల ఎలెక్ట్రిక్ ఆటో ను, 19977-78 సంవత్సర 7వ తరగతి విద్యార్థులు అందించిన 2 లక్షల 16 వేల రూపాయల విలువ గల డైనింగ్ టేబుల్ సెట్ లను ప్రారంభించారు. సుల్తాన్ పూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా 9 లక్షల రూపాయలతో శిథిలావస్థలో ఉన్న డైనింగ్ హాల్ రిన్నోవేషన్ పనులు, 5 లక్షల రూపాయలతో చేపట్టిన అంతర్గత రోడ్డు, గేటు ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థులకు అవసరమైన షూస్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు సైకిల్స్ అందించేందుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు దాతలు అందించిన కిచెన్ షెడ్డు కు అవసరమైన 9 డైనింగ్ టేబుల్స్, 18 బెంచీలను కలెక్టర్ పంపిణీ చేశారు. విద్యాలయాల్లో విద్యార్థులకు సరైన బోధన అందించేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎలిగేడు తహసీల్దార్ యాకన్న, ఎంపిడిఓ భాస్కర్ రావు, మండల విద్యాశాఖ అధికారి పాఠశాల హెడ్మాస్టర్ నరేంద్ర చారి, సంతోష్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 8న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

**... జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై -02 అక్షరం న్యూస్బీ**

జూలై 8న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 3 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ , 1 సివిల్ అసిస్టెంట్ సర్జన్ (ఎంబిబిఎస్) పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు జూలై 8న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, జనరల్ సర్జరీ గైనకాలజిస్ట్ , ఆర్థోపెడిక్స్ నిపుణులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వ బడుతుందని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నెలకు 52,351 రూపాయల వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 949485396 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**



**పెద్దపల్లి టౌన్ జులై 02 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని హోటల్లు బార్ అండ్ రెస్టారెంట్లు వినియోగ దారులకు నాణ్యమైన భోజనాలు టిఫిన్లు అందించాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భారీ జరిమానా తప్పదని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ హెచ్చరించారు పట్టణంలోని హోటల్లు బార్ అండ్ రెస్టారెంట్లను కమీషనర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కిచెన్ రూమ్ లను పరిశీలించి పలు ఆదేశాలు జారీ చేశారు. రెస్టారెంట్లో నిల్వ ఉంచిన చికెన్, మటన్ ను గుర్తించి మిగిలిన చికెన్, మటన్ ను పారవేయాలే తప్ప వినియోగదారులకు పెట్టొద్దని ఆయన హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన రెండు హోటళ్లకు రూ.32వేల జరిమానా విధించారు ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి దేవాలయానికి జంగ ప్రభాకర్ రెడ్డి రూ. రెండు లక్షల విరాళం

**... మొదటి విడతగా రూ ?1,66,000 అందజేత**



**కాల్వ శ్రీరాంపూర్ పెద్దపల్లి జిల్లా జూలై 2 అక్షరం న్యూస్**

కాల్వ శ్రీరాంపూర్ లో నూతనంగా నిర్మించబోయే శ్రీ అయ్యప్ప దేవాలయ నిర్మాణం కొరకు తన వంతు ఆర్థిక సహాయంగా కాల్వ శ్రీరాంపూర్ మండలం మొట్లపల్లి వాస్తవ్యులు ప్రస్తుతం హనుమకొండలో నివాసముంటున్న ప్రముఖ కాంట్రాక్టర్ శ్రీమతి,శ్రీ జంగ ప్రభాకర్ రెడ్డి -నర్మద రెండు లక్షల పదహారు వేయిల రూపాయలు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఇందులో భాగంగా మొదటి విడతగా ఒక లక్ష అరవై ఆరు వేయిల రూపాయలు మంగళవారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. సామాన్య కుటుంబం నుండి అంచలంచెలగా ఉన్నత స్థానానికి చేరుకున్న జంగా ప్రభాకర్ రెడ్డి గత కొంతకాలంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఆలయాల నిర్మాణాలకు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమంలో ఆర్థిక సాయం అందిస్తూ తన వంతు పాత్ర నిర్వహిస్తున్నారు. ఎవరికైనా ఏదైనా ఆపద ఉన్నదని తెలిస్తే వెంటనే స్పందించి తోచిన సాయం అందిస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. జంగ ప్రభాకర్ రెడ్డి సేవా కార్యక్రమాల పట్ల పలువురు అభినందిస్తున్నారు.

# అవినీతి అధికారి శాశ్వత తొలగింపే, అవినీతికి శాశ్వత పరిష్కారం

## ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలి. శిక్షలు కఠినంగా ఉండాలి.

**సుల్తానాబాద్, అక్షరం న్యూస్ ప్రతినిధి, జూలై 2. (మహమ్మద్ యూసుఫ్ అలీ )**

అవినీతి, లంచం, సమాజంలో ఒక క్యాన్సర్‌లా వ్యాపిస్తూ, ఏళ్ళు గా ప్రజల విశ్వాసాన్ని, పరిపాలనా వ్యవస్థను నాశనం చేస్తుంది. సమాజం లో ఏ వ్యవస్థను చూసినా అవినీతి యధేచ్ఛగా రాజ్యామేలుతుందని అందరికీ తెలిసిన విషయమే. అయినా నేను గతం లో రాసినట్లు ప్రజలు అవినీతి తో సహజీవనం చేయడానికి అలవాటు పడిపోయారు. ఏదైనా పని కావాలంటే పైసలు ఖర్చు అంటే లంచం ఇవ్వాల్సిందేనని, ఫిక్స్ అయిపోయారు. అందుకే అవినీతి అధికారులకు రెక్కలొచ్చినట్లు ఎగురుతూ ఇష్టా రీతిలో జనాల్ని పీడిస్తూ మరీ లంచాలు వసూలు చేస్తున్నారు. కొన్ని సార్లు విద్యావంతులు, ధైర్యవంతులు, సామాజిక సంస్కర్తలు అవినీతి అధికారుల గుట్టు రట్టు చేస్తూ అవినీతి శాఖ కు సమాచారం అందించి ఇలాంటి లంచం తీసుకునే వారి బాగోతాలను బట్ట బయలు చేస్తున్న సంఘటనలు అప్పుడప్పుడు వార్తల్లో నిలుస్తుంటాయి. కానీ ఆ తర్వాత జరిగింది ఏమిటో చాలా మందికి తెలియదు. కోర్టు , పైరవీలు, మళ్ళీ ఏదో రకంగా ఉద్యోగం లోకి వేరే చోట పోస్టింగ్ తీసుకుని మళ్ళీ యదా విధిగా ఉద్యోగాలు చేయడం మన సమాజంలో మామూలు విషయం. ఒకటి కంటే ఎక్కువ సార్లు అవినీతి కేసుల్లో ఇరుక్కుని ఇంకా ఉద్యోగాలు చేస్తున్నావారు కూడ చాలా మంధి ఉన్నారు. దురదృష్ట వశాత్తు మన చట్టం లోని లొసుగుల కారణంగా ఈ అవినీతి లో పట్టుబడ్డ అధికారులు మళ్ళీ ఉద్యోగాల్లోకి తిరిగి వెళ్ళడం పైగా పూర్తి జీత భత్యాలు పొందడం కూడ జరుగుతుంది. అవినీతి నిరోధక శాఖ అధికారులు లంచగొండి అధికారులను పట్టుకున్నప్పుడు, వారిని శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించడం లాంటి కఠిన చట్టాలు లేని కారణంగా ఇదంతా జరుగుతుంది. ప్రభుత్వ వ్యవస్థలో పనిచేసే అధికారులు ప్రజల సేవకులుగా ఉండాలి కానీ అధికార గర్వం తో ఎదురుతిరిగి దోచుకుంటున్నారు. ఇటువంటి వ్యక్తులను ఉద్యోగంలో కొనసాగనివ్వడం అవినీతిని సమర్ధించినట్లే ,అవినీతి అనేది కేవలం ఆర్థిక విషయమే కాదు, సమాజంలోని నీతి, నైతిక విలువలను కూడ దెబ్బతీస్తుంది. ఒక అధికారి లంచం తీసుకుంటున్నాడు అంటే అతను సామాన్య ప్రజల హక్కులను హరిస్తున్నాడని అర్థం. ప్రజాస్వామ్య వ్యవస్థ లో ప్రజల హక్కులను కాపాడే మొదటి భాద్యత ప్రభుత్వాలధి. ఈ విషయాన్ని ఎవరూ పరిగణనలోకి తీసుకోవడం లేధు. అవినీతి నిరోధక శాఖ అధికారులు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నప్పుడు, తాత్కాలిక సస్పెన్షన్‌తో వదిలేయడం ముమ్మాటికి తప్పే. అధికారి ఉద్యోగాన్ని అడ్డం పెట్టుకుని ప్రజలను పీల్చి లంచాలు తింటుంటే అటువంటి వ్యక్తులను విధులనుంచి శాశ్వత తొలగింపు ఎందుకు చేయలేక పోతున్నారనేధి ప్రశ్న? ఇలాంటి ఘటనల ద్వారానే ప్రజలు ప్రభుత్వ వ్యవస్థపై విశ్వాసం కోల్పోతున్నారు. ఫలితంగా నేరుగా వెళితే పని కాదని పైరవీల వైపు మొగ్గుచూపుతున్నారు.ఈ పైరవీకారులు ప్రజలను మరో దారి లో దోచుకుంటున్నారు. అవినీతి అధికారి శాశ్వత తొలగింపు ఇతర అధికారులకు ఒక హెచ్చరికగా పనిచేస్తుంది. తద్వారా కొంతైనా వ్యవస్థల్లో మార్పు మొదలవుతుంది. అవినీతి అధికారులను శాశ్వతంగా




ఉద్యోగం నుంచి తొలగించడం అనేది కేవలం శిక్ష కాదు, సమాజంలో న్యాయం, వ్యవస్థ పారదర్శకతను నెలకొల్పే చర్య. ఇది ప్రజలకు న్యాయాన్ని,పాలన పట్ల విశ్వాసాన్ని, నెలకొల్పుతుంది . అవినీతి నిరోధక శాఖ సమర్ధవంతంగా పని చేస్తూ, కఠిన చర్యలు తీసుకుంటే, సమాజంలో అవినీతి లేని భవిష్యత్తు సాధ్యమవుతుంది. గతం లో తమపై ఎక్కడ ఫిర్యాదు చేస్తారోననే గుబులుతో తీసుకున్న లంచం సొమ్మును ఇచ్చిన వ్యక్తులకే తిరిగిచ్చేసి క్షమాపణలు కోరిన సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. అందుకే, “అవినీతికి శాశ్వత తొలగింపే శాశ్వత పరిష్కారం” అనే సూత్రం అమలు కావాలి



# వర్షాకాలం పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జూలై 15 నాటికి రోడ్ల పై ఎక్కడా ప్లాస్టిక్, చెత్త లేకుండా శుభ్రం చేయాలి**

**పట్టణాలలో రోడ్ల పక్కన అవెన్యూ ప్లాంటేషన్ క్రింద ఎత్తైన మొక్కలు నాటాలి**

**పట్టణంలో కనీసం 300 ఇండ్లలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం క్రింద సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు**

**పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీ లు పని తీరు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై -02 అక్షరం న్యూస్**

వర్షాకాలం పారిశుధ్య నిర్వహణ పట్ల పట్టణాలలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారుబుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీ లు పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణాలలో చేపట్టిన అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, త్రాగు నీటి సరఫరా, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ వసూలు, వన్ మహోత్సవం సంబంధిత అంశాల పై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి. పట్టణాలలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అంతర్గత రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలో ప్రతి రోజూ త్రాగు నీటి సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పట్టణాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలకు ఎప్పటికప్పుడు చెల్లింపులు చేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి వార్డు పరిధిలో పారిశుధ్య నిర్వహణ, ఇంటింటి నుంచి చెత్త సేకరణ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య పనులను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రోడ్డు మీద చెత్త, ప్లాస్టిక్ ఉండటానికి వీలు లేదని అన్నారు. ప్రతి రోజూ ఉదయం పారిశుధ్య కార్మికుల పని తీరు మున్సిపల్ అధికారులు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జూలై నెలాఖరు వరకు సుల్తానాబాద్ పట్టణంలో డంప్ యార్డ్ సమస్య పరిష్కారం చేయాలని అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో పని చేయని పారిశుధ్య కాంట్రాక్టర్ లను తొలగించాలని అన్నారు. రోడ్ల పై చిత్త వేయకుండా వాణిజ్య వ్యాపారులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.జూలై 15 నాటికి రోడ్డు పై ఎక్కడా చెత్త, ప్లాస్టిక్ ఉండకూడదని అన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రంగా మేయింటేన్ చేయాలని అన్నారు. మార్కెట్, పెట్రోల్ బంక్ వద్ద పబ్లిక్ టాయిలెట్స్ ఉండాలని అన్నారు. పబ్లిక్ ప్రదేశాలో చెత్త వేస్తే భారీ జరిమానా విధించాలని కలెక్టర్ సూచించారు. రోడ్ల పై నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, గుంతలను పూర్తి స్థాయిలో పూడ్చివేయాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద పట్టణాలలో గ్రీనరి పెంచాలని, అవెన్యూ ప్లాంటేషన్ క్రింద 2 మీటర్ల కంటే ఎత్తైన మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ట్రీ గార్డ్ కర్ర మొదలైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో చేపట్టిన సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.మురికి కాల్వలో చెత్త వేసే వారిని గుర్తించేందుకు వార్డు అధికారులు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ యంత్రాంగంతో సహకరించకుండా అపరిశుభ్రత వ్యాప్తి చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. పట్టణాలలో ఎక్కడా అక్రమ నిర్మాణాలు జర్గడానికి వీలు లేదని, మన అనుమతులకు లోబడి నిర్మాణాలు జరుగుతున్నాయో లేదో రెగ్యులర్ గా చెక్ చేయాలని అన్నారు.పట్టణాలలోని రెసిడెన్షియల్ హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనవసరమైన చెత్త ఉండకుండా చూడాలని అన్నారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం పై విస్తృత ప్రచారం కల్పించి పట్టణంలో 300 ఇండ్లలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు లక్ష్యంగా పని చేయాలని అన్నారు. పాఠశాలలు, హాస్టల్స్ లో కూడా సోలార్ ప్యానెల్ ఏర్పాటు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పాఠశాల వార్షిక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పాఠశాల ప్రాంగణం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**పాఠశాల వివరాలను ఎప్పటికప్పుడు యూ.డి.ఐ.ఎస్.ఈ లో అప్ డేట్ చేయాలి**

**మంథని మండలంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ పై హెడ్ మాస్టర్ లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై -02 అక్షరం న్యూస్**

ప్రతి పాఠశాల వార్షిక ప్రణాళికను సిద్ధం చేసుకోని, వాటి సాధన దిశగా కృషి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.

బుధవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని మండలంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ పై హెడ్ మాస్టర్ లతో పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మంథని మండలంలో 59 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, ప్రతి రోజు పాఠశాలలో ఫేషియల్ రికగ్నైంట్ సిస్టం ద్వారా ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలని అన్నారు. టీచర్లకు సెలవులు మంజూరు విషయంలో నిబంధనలు పాటించాలని, ఒకేసారి టీచర్లు అంతా సెలవులు పెట్టకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం స్కావెంజర్స్ నిధులను ప్రభుత్వం ముందుగానే విడుదల చేస్తుందని, పాఠశాల ప్రాంగణం, పరిసరాలను క్లీన్ గా మెయింటైన్ చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను ప్రతిరోజు పరిశీలించాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. పాఠశాలలోనే త్రాగునీటి సరఫరా పైప్ లైన్ సరిగ్గా ఉందో లేదో పరిశీలించాలని అన్నారు. టీచర్లు సమయపాలన తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు యూ.డి.ఐ.ఎస్.ఈ లో అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి పాఠశాల వార్షిక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాబోయే 10 నెలల పాటు సాధించాల్సిన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు ఉపాధ్యాయులు ప్రణళికాబద్ధంగా పనిచేసేలా చూడాలని అన్నారు. ప్రతి నెలా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు బోధన ఎలా ఉంటుంది, విద్యా ప్రమాణాలు పెంచడానికి ఇంకా ఏ చర్యలు తీసుకోవాలి ఇలాంటి అంశాల పై రివ్యూ సమావేశాలు నిర్వహించుకోవాలని కలెక్టర్ తెలిపారు. హెడ్ మాస్టర్లు, ఉపాధ్యాయులు సంయుక్తంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.కాంప్లెక్స్ పరిధిలో ఉన్న సమస్యలను అక్కడే పరిష్కరించుకోవాలని అన్నారు. హై స్కూల్ విద్యార్థులకు పాఠ్యాంశాల అర్థమయ్యేలా బోధించాలని అన్నారు. పేరెంట్ టీచర్స్ మీటింగ్ సమావేశాలు ప్రతి నెలా జరగాలని, వీటికి కనీసం 60 శాతం తల్లిదండ్రులు హాజరు అయ్యేలా చూడాలని అన్నారు. కాంప్లెక్స్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌలిక వస్తువులు కల్పనకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. వన మహోత్సవం క్రింద మొక్కల పెంపకం లక్ష్యాలు సాధించాలని, పెట్టిన మొక్కల జియో ట్యాగింగ్ వేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కపాలి చందు మొబైల్స్‌ను ప్రారంభించిన... జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్





**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 2/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా శ్రీ కోదండ రామాలయం కాంప్లెక్స్ నందు నూతనంగా ప్రారంభిస్తున్న కాపాలి వారి చందు మొబైల్స్ షాప్ ను చీఫ్ గెస్ట్ గా హాజరై రిబ్బన్ కట్ చేసి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూబుధవారం వైరా రామాలయం కాంప్లెక్స్ నందు నూతనంగా వ్యాపారాన్ని ప్రారంభించి వ్యాపార ప్రారంభోత్సవానికి నన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించి యాజమాన్యానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ మీరు వ్యాపారం దినదిన అభివృద్ధి చెంది మీరు వ్యాపారంలో ఇలాంటి ఒడిదుడుకో లేకుండా వ్యాపారం సజావుగా సాగాలని వారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నాను.. సందర్భంగా యాజమాన్యానికి బెస్ట్ ఆఫ్ లక్ చెప్పి అభినందించారు.. ఈ కార్యక్రమంలో బోళ్ళ గంగారావు, పణితి శ్రీను, పల్లపు కొండలు, పమ్మి అశోక్, తోటకూర గోపి, పణితి వెంకటేశ్వర్లు, ప్రశాంత్, షేక్ రహీం (పండు), తేలవత్ రవి, కొమ్ము భాస్కర్, తదితరులు పాల్గొన్నారు....

## ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వీస్ రోడ్డు రైతుల రాకపోకలకు అనుమతి ఇవ్వాలి ..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 2/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా:- ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వీస్ రోడ్డు గండగలపాడు నుంచి వైరా నది వైపు మరియు .సోమవరం వైపు రైతుల రాకపోకలకు అనుమతి ఇవ్వాలి అని వైరా మున్సిపాలిటీ పరిధిలో గండగలపాడు రైతులు బుధవారం నేషనల్ హైవే అథారిటీ ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాజెక్టు కార్యాలయం లో పిడి కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, వైరా సొసైటి డైరెక్టర్ బలెపోగు శ్రీనివాసరావు, హరి వెంకటేశ్వరరావు, కామినేని రవి, చిత్తారు మురళి పుచ్చకాయల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 2 (అక్షరంన్యూస్)**

పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళల ఫిర్యాదుల పట్ల తక్షణమే చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకుఆదేశించారు. బుధవారం మహిళా పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు, చార్జిషిట్ రికార్డులు, సీడీ ఫైళ్లను పరిశీలించి అధికారులు పలు సూచనలు చేశారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యత కల్పించాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వారి రక్షణకై చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళల సమస్య పరిష్కారంలో భాగంగా మహిళా పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళలు, వారు చేసే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే మహిళలతో మర్యాదగా మాట్లాడాలని, వారు చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలని, ఫిర్యాదులవట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా విధిగా కళాశాలలు, పాఠశాలలను, మహిళలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను మహిళా పోలీసు సిబ్బంది సందర్శించి, వారికి రక్షణగా నిలిచే చట్టాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఆపద సమయంలో పోలీసుల సహాయం పొందే విధానం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.

# గోదావరిఖని 46వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో ఎమ్మెల్యే ప్రజలతో ముఖాముఖీ – సమస్యలపై తక్షణ స్పందన

**మీ సమస్యలను పరిష్కారం చేయడానికి మీ**



**అన్నగా మీ తమ్ముడిగా మీ కొడుకుగా నేనున్నా**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 2: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం శాసనసభ నియోజకవర్గానికి చెందిన శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాగూర్, ప్రజలకు నిబద్ధతతో పని చేస్తున్న ప్రజానాయకునిగా తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో గోదావరిఖని 46వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో బుధవారం సాయంత్రం ఆయన 'గడప గడపకు ప్రజాప్రతినిధి' కార్యక్రమంలో భాగంగా వివిధ వీధుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా ముఖాముఖీగా మాట్లాడారు. వారి జీవన పరిస్థితులు, ఎదుర్కొంటున్న సవాళ్లు, సమస్యలు, అవసరాలపై సమగ్రంగా తెలుసుకున్నారు. మురుగునీటి పారుదల, మంచినీటి సరఫరా లోపం, రోడ్ల స్థితిగతులు, వీధి దీపాల నిర్వహణ, మౌలిక సదుపాయాల లోపాలపై ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల వినతులను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే , వెంటనే సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని చోట్ల సమస్యల పరిష్కారానికి తక్షణంగా పనులు ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టారు. ఈ పర్యటనలో ఆయన్ను పురపాలక అధికారులు, డివిజన్ కార్పొరేటర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున అనుసరించారు. ప్రజల నుండి గౌరవ ఎమ్మెల్యే గారికి గాఢమైన ఆదరణ లభించింది. ప్రజలలో గౌరవ రాజ్ ఠాగూర్ పై భరోసా పెరిగిందని పలువురు వ్యక్తమ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:"ప్రజల సమస్యలే నా సమస్యలు. ప్రజల ఇంటివద్దకే వచ్చి వారి



గొంతు వినడం నా బాధ్యత. రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే దిశగా నిరంతరం కృషి చేస్తాను. నిత్యం ప్రజలతో ఉన్నానన్న భావన కలిగేలా పాలన సాగించడమే నా లక్ష్యం."ఈ కార్యక్రమం స్థానిక ప్రజల హృదయాలను గెలుచుకుంటూ, పాలనకు ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించే దిశగా మరో అడుగుగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతపల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాతిపల్లి ఎల్లయ్య గారు మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు

# కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల పద్దతి రోజుకు మరింత పెరుగుతోంది

**స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం పని చేస్తా.. నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలి.. – రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ .**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 2 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

దళారీ వ్యవస్థ లేకుండా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకలను అదే విధంగా పని చేయాలని అన్నారు. ఎన్ని.టి.పి.సి లోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాలో బుధవారం జరిగిన రామగుండం నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ సంగీతం శ్రీనివాస్ గారు హాజరయ్యారు. నా గెలుపు కోసం పని చేసిన ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకొని చూసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు రూ. 500 బోనస్, రైతు భరోసా ద్వారా రైతుల ఖాతాల్లో జమ చేసిన గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వడ్ల కట్టింగ్ లేకుండా తడిచిన, రంగు మారిన వడ్లను కొనుగోలు చేపించడం జరిగిందిని చెప్పారు.. డివిజన్ లో, గ్రామాలలో ఉండే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి, గడపకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడూ వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలతో ధైర్యంగా వెళ్ళి ఓటు అడగాలిని అప్పుడే గెలుస్తారన్నారు. ఎమ్మెల్యే గా నేను గెలవడానికి ఎంత కష్టపడ్డారో మీరు గెలిస్తే ఎక్కువ సంతోషం నాకే ఉంటుందని తెలిపారు. మీ గెలుపు కోసం నా శాయశక్తుల కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహంకాళి స్వామి బొంతల రాజేష్ అసిఫ్ రహీం అబ్దుల్లా భరత్ గౌడ్ శంకర్ నాయక్ కార్పోరేటర్లు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.








## వంద రజుల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాన్ని నెరవేర్చాలి.. అదనపు కలెక్టర్ అరుణశ్రీ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాన్ని నెరవేర్చాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) %ు% రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం మెప్మా సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ వీధి వ్యాపారుల కామన్ ఇంటరెస్ట్ గ్రూప్ లు , నూతన స్వయం సహాయక సంఘాలు, స్లమ్ లెవెల్ ఫెడరేషన్ లను ఏర్పాటు చేయడంపై వంద రోజుల కార్యాచరణ లో విధించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి మెప్మా సిబ్బంది మరింత చురుగ్గా పని చేయాలని అన్నారు. రుణాలను రికవరీ చేయించడంలోనూ చొరవ తీసుకోవాలని అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు నిర్మాణ పురోగతికి అనుగుణంగా ప్రభుత్వ%శీ% దశల వారీగా సొమ్ము విడుదల చేయనున్నందున త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి కావడానికి లబ్దిదారులకు ముందుగా బ్యాంకుల ద్వారా ఆర్థిక సహకారం అందేలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ మోడల్ కాలనీ నిర్మించడానికి అనువుగా ఉండే ప్రాంతాలను గుర్తించి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు , ఆర్ పి లు పాల్గొన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా బుధవారం పలు డివిజన్లలో వివిధ కార్యక్రమాలు చేపట్టారు. విలేజ్ రామగుండం లో శిథిలమైన భవనాన్ని కూల్చివేశారు. కల్యాణ్ నగర్ లోని వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్ లపై అవగాహన కల్పించారు. ఎఫ్ సి ఐ రోడ్డులో ఖాజీపల్లి వద్ద రహదారి ప్రక్కన మెరిగిన ముళ్ళ పొదలు , తుప్పలు తొలగించారు. సంజయ్ గాంధీ నగర్ లో రోడ్డు పై గుంతలను పూడ్చారు. కూర గాయల మార్కెట్ లో చిరువ్యాపారులకు పి ఎం స్వనిధి తదితర పథకాల పై అవగాహన కల్పించారు. ఆస్తి పన్ను సమస్యల పరిష్కారానికై నగర పాలక సంస్థ కార్యాలయంలో రెవెన్యూ మేళా నిర్వహించారు. రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఆయా కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించగా సంబందిత సిబ్బంది పాల్గొన్నారు.










# 28 ఏళ్ళలో అతిపెద్ద పతనం..

## 5నెలల్లో రూ.91.13 లక్షల కోట్లు ఆవిరి..!



భారత స్టాక్ మార్కెట్ పతనం కారణంగా దేశ పెట్టుబడిదారులే కాదు, ప్రపంచ పెట్టుబడిదారులు కూడా ఆందోళన చెందుతున్నారు. నిజానికి, అక్టోబర్ నుండి మార్కెట్ కఠినమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ దూకుడుకు కట్టడి సంకేతాలు కనిపించడం లేదు. ఫిబ్రవరి నెల కేవలం 28 రోజులు మాత్రమే అయినప్పటికీ, ఈ 28 రోజుల్లో పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్ నుండి దాదాపు రూ.41 లక్షల కోట్లు కోల్పోయారు. ఫిబ్రవరి చివరి ట్రేడింగ్ రోజు అంటే శుక్రవారం(ఫిబ్రవరి 28), భారత స్టాక్ మార్కెట్‌లో భారీ అమ్మకాలు కనిపించాయి. ఉదయం ట్రేడింగ్‌లోనే నిఫ్టీ, సెన్సెక్స్ తీవ్ర క్షీణతను నమోదు చేశాయి. నిఫ్టీ 50 పాయింట్లు పడిపోయి 22,433 వద్ద దిగువన ప్రారంభమైంది. ఆపై 400 పాయింట్లకు పైగా పడిపోయి, ఇంట్రాడే కనిష్ట స్థాయి 22,120ని తాకింది. అదే సమయంలో, సెన్సెక్స్ 74,201 స్థాయిలో ప్రారంభమైంది. తరువాత ఇంట్రాడేలో కనిష్ట స్థాయి 73,173 ను తాకింది. చివరికి 1,400 పాయింట్లకు పైగా క్షీణతను నమోదు చేసింది. బ్యాంక్ నిఫ్టీ కూడా 48,437 వద్ద దిగువన ప్రారంభమైంది. ఆపై ఇంట్రాడేలో 48,078 కనిష్ట స్థాయిని తాకి 1.30 శాతం పడిపోయింది. భారత స్టాక్ మార్కెట్ పతనం గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. భారత స్టాక్ మార్కెట్ 28 సంవత్సరాలలో అతిపెద్ద పతనాన్ని చూస్తోంది. పంచక్ 5 రోజులు అయినప్పటికీ, స్టాక్ మార్కెట్ గత 5 నెలలుగా ఈ పంచక్‌ను ఎదుర్కొంటోంది. గత 5 నెలల్లో %దీూజు% మార్కెట్ క్యాప్ దాదాపు రూ.91.13 లక్షల కోట్లు కోల్పోయింది. అంటే గత 5 నెలల్లో మార్కెట్ నుండి రూ. 91 లక్షల కోట్ల నిధులు తుడిచి పెట్టుకుపోయాయి. ఈరోజు అమ్మకాలు ఫ్రంట్‌లైన్ ఇండెక్స్‌కు మాత్రమే పరిమితం కాలేదు. బిఎస్ఇ స్మాల్-క్యాప్ ఇండెక్స్ 3.40 శాతానికి పైగా పడిపోయింది. బిఎస్ఇ మిడ్-క్యాప్ ఇండెక్స్ దాదాపు 3 శాతం క్షీణించింది. పతంజలి ఫుడ్స్, గ్రాన్యూల్స్ ఇండియా, ఆదిత్య బిర్లా రియల్ ఎస్టేట్, దీపక్ ఫెర్టిలైజర్స్, రెడింగ్టన్ వంటి స్టాక్స్ అత్యధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అయితే, ఇండస్ట్రీస్, స్టార్ హెల్త్ అలైడ్ ఇన్సూరెన్స్, పాలీక్యాబ్ ఇండియా, కేబుల్, కోల్ ఇండియా వంటి స్టాక్‌లలో బలమైన కొనుగోళ్లు కనిపించాయి. మధ్యాహ్నం ఒంటి గంటకు, 81 బిఎస్ఇ-లిస్టెడ్ స్టాక్‌లు అప్పర్ సర్క్యూట్‌ను తాకగా, 460 స్టాక్‌లు లోయర్ సర్క్యూట్‌లో లాక్ అయ్యాయి. ఇదే కాలంలో, 46 స్టాక్‌లు 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకోగా, 817 స్టాక్‌లు 52 వారాల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. స్టాక్ మార్కెట్లో ఈ గందరగోళం గత ఏడాది అక్టోబర్ నెల నుండి కొనసాగుతున్నప్పటికీ, ఫిబ్రవరి నెల స్టాక్ మార్కెట్‌కు మృత్యుఘోషగా మారింది. ఫిబ్రవరి నెలలోనే దాదాపు రూ.41 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. జనవరి 31న బిఎస్ఇ మార్కెట్ క్యాప్ రూ.4,24,02,091.54 లక్షల కోట్లు. ఫిబ్రవరి నెల 28 రోజుల్లో మధ్యాహ్నం 1.15 గంటల వరకు రూ.40,80,682.02 కోట్ల నష్టం వాటిల్లింది. గణాంకాలను పరిశీలిస్తే, జనవరి నెలలో రూ.17,93,014.9 లక్షల కోట్ల నష్టం సంభవించింది. డిసెంబర్‌లో పెట్టుబడిదారులు రూ.4,73,543.92 లక్షల కోట్లు నష్టపోయారు. నవంబర్ గురించి మాట్లాడుకుంటే, పెట్టుబడిదారులు దాదాపు రూ.1,97,220.44 లక్షల కోట్ల లాభం ఆర్జించిన ఏకైక నెల ఇదే. ఫిబ్రవరి తర్వాత అత్యంత దారుణమైన నెల అక్టోబర్. అక్టోబర్‌లో బిఎస్ఇ మార్కెట్ క్యాప్ రూ.29,63,707.23 లక్షల కోట్లు తగ్గింది. 1996 తర్వాత వరుసగా 5 నెలలు మార్కెట్ క్షీణతను చూడటం ఇదే మొదటిసారి. గతంలో, 1996 సంవత్సరంలో మార్కెట్‌లో ఇటువంటి పరిస్థితి కనిపించింది. అక్టోబర్ నెల నుండి స్టాక్ మార్కెట్ నిరంతర క్షీణతను చూస్తోంది. డేటా ప్రకారం, సెన్సెక్స్ 4,910.72 పాయింట్లు, అంటే 5.82 శాతం క్షీణించింది. నిఫ్టీ 1,605.5 అంటే 6.22 క్షీణించింది. నవంబర్ నెలలో సెన్సెక్స్ 0.52 శాతం అంటే 413.73 పాయింట్లు పెరిగింది. మరోవైపు, నిఫ్టీ 0.31 శాతం అంటే 74.25 పాయింట్లు క్షీణించింది. సెన్సెక్స్ 638.44 పాయింట్లు (0.82 శాతం) క్షీణించగా, నిఫ్టీ 136.4 పాయింట్లు (0.58 శాతం) క్షీణించింది. నిజానికి, డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించినణాంకాలు ఈ సాయంత్రం విడుదల కానున్నాయి. ఈ త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ మళ్లీ వేగం పుంజుకోగలదని పెట్టుబడిదారులు విశ్వసిస్తున్నారు. విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు మార్కెట్‌ను ప్రభావితం చేశాయి. సెప్టెంబర్ చివరిలో నమోదైన రికార్డు స్థాయి నుండి మార్కెట్ 14 శాతం పడిపోయింది. భారత స్టాక్ మార్కెట్లో విదేశీ పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలు జరిపారు. 2025లో ఇప్పటివరకు విదేశీ పెట్టుబడిదారులు రూ.1,13,721 కోట్ల విలువైన భారతీయ స్టాక్‌లను విక్రయించారని డేటా చూపిస్తుంది. 5 నెలల్లో విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్ నుండి దాదాపు 3.11 లక్షల కోట్ల రూపాయలను ఉపసంహరించుకున్నారు. ఫిబ్రవరిలో, ఎఫ్ఐఐలు రూ.47,349 కోట్ల విలువైన భారతీయ ఈక్విటీలను విక్రయించగా, డిఐఐలు రూ.52,544 కోట్ల విలువైన నికర కొనుగోళ్లు చేశారు. అంతేకాకుండా ఆసియా మార్కెట్లు కూడా క్షీణతను చూశాయి.

## నెలవారీ పొదుపు చేసే వాళ్లకి గుడ్ న్యూస్.. ఆ పోస్టాఫీస్ స్కీమ్ ద్వారా అదిరే రాబడి..!



భారతదేశంలోని పెట్టుబడిదారులకు నమ్మకమైన పెట్టుబడి ఎంపికలుగా పోస్టాఫీసు పథకాలు ఉంటాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు పొదుపు అలవాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గతంలో పోస్టాఫీసుల్లో చిన్న మొత్తాల పొదుపు పథకాలను ప్రారంభించింది. ఈ పథకాల్లో నెలవారీ పొదుపు చేసే వాళ్లకు రికరింగ్ డిపాజిట్ స్కీమ్ అనువైనదని నిపుణులు చెబుతున్నారు. అయితే స్కీమ్‌లో రాబడి గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డీ) పథకం చిన్న నెలవారీ విరాళాల ద్వారా సంపదను పెంచుకోవడానికి ఒక గొప్ప మార్గం. కేవలం రూ. 100 కనీస డిపాజిట్‌తో ఈ స్కీమ్‌లో చేరవచ్చు. ఈ పథకంలో 6.7 శాతం ఆకర్షణీయమైన వడ్డీ రేటును పొందవచ్చు. అలాగే పెట్టుబడిపై హామీతో పాటు సురక్షితమైన రాబడిని వస్తుంది. పోస్ట్ ఆఫీస్ ఆర్‌డీ పథకం స్థిర రాబడితో కూడిన నమ్మకమైన పెట్టుబడి ఎంపిక. ఇది ఐదు సంవత్సరాల మెచ్యూరిటీ ప్లాన్ చిన్న నెలవారీ డిపాజిట్లు చేయడం ద్వారా గణనీయమైన పొదుపులను కూడబెట్టుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ స్కీమ్‌లో నెలకు ఎంత పెట్టుబడి పెడితే ఎంత లాభం వస్తుందో? ఓ సారి తెలుసుకుందాం. వివిధ నెలవారీ పెట్టుబడులపై రాబడిప్రతి నెలా రూ. 2000 పెట్టుబడి పెట్టడం 5 సంవత్సరాలలో మొత్తం పెట్టుబడి రూ. 1,20,000 అవుతుంది. మెచ్యూరిటీ మొత్తం రూ. 1,42,732 వస్తుంది. అంటే ఈ స్కీమ్ ద్వారా పెట్టుబడిపై రూ. 22,732 మేర లాభం పొందవచ్చు. ప్రతి నెలా రూ. 3000 పెట్టుబడి పెట్టడం 5 సంవత్సరాలలో మొత్తం పెట్టుబడి రూ. 1,80,000 అవతుంది. మెచ్యూరిటీ మొత్తం రూ. 2,14,097 వస్తుంది. లాభం రూ. 34,097 వస్తుంది. ప్రతి నెలా రూ. 5000 పెట్టుబడి పెట్టడం ద్వారా ఐదు సంవత్సరాలలో మొత్తం పెట్టుబడి రూ. 3,00,000 అవతుంది. మెచ్యూరిటీ అనంతరం రూ. 3,56,830 పొందవచ్చు. ఈ స్కీమ్‌లో సంపాదించిన మొత్తం వడ్డీ రూ. 56,830గా ఉంటుంది. పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం అనేది కాలక్రమేణా తమ పొదుపును పెంచుకోవాలనుకునే వ్యక్తులకు సురక్షితమైన, క్రమశిక్షణ కలిగిన పెట్టుబడి ఎంపిక అని నిపుణులు చెబుతున్నారు. స్థిరమైన డిపాజిట్ ప్లాన్‌తో మీరు స్థిర వడ్డీ రేటు నుంచి ప్రయోజనం పొందుతూ గణనీయమైన రాబడిని పొందవచ్చు.




# మైదా పిండి ఆరోగ్యానికి ఎంత హానికరమో తెలుసా..?



రిఫైన్డ్ గోధుమ పిండి. దీన్నే మైదా అని, ఆర్ పర్పోస్ ఫ్లోర్ అని కూడా పిలుస్తారు. బయట మనం తినే అనేక ఆహారాల్లో మైదానే ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. గోధుమ పిండిలోని ఫైబర్‌ను పూర్తిగా తొలగించి రీఫైన్ చేసి ఈ మైదా పిండిని తయారు చేస్తారు. అందువల్ల మైదా పిండిలో కార్బొహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. అయితే కేవలం కార్బొహైడ్రేట్లు ఉండడం మినహా మన ఆరోగ్యానికి మైదా ఏ రకంగానూ మేలు చేయదని, దీంతో కలిగే నష్టమే అధికంగా ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మైదాను అధికంగా తీసుకోవడం వల్ల అనేక అనర్థాలు సంభవిస్తాయని వారు అంటున్నారు. తరచూ మనం మైదాతో చేసిన అనేక ఆహారాలను తింటుంటాం. ఇవి మనకు హాని కలిగిస్తాయని వారు చెబుతున్నారు. షుగర్ పెరిగే ప్రమాదం..రీఫైన్డ్ చేయబడిన గోధుమ పిండిలో పోషకాలు అసలు ఉండవు. ముఖ్యంగా ఫైబర్ అసలే ఉండదు. బి విటమిన్లు అయిన థయామిన్, నియాసిన్, ఫోలేట్, ఐరన్, మెగ్నిషియం, జింక్, యాంటీ ఆక్సిడెంట్లు కూడా కోల్పోవాల్సి వస్తుంది. రీఫైన్ చేయబడని గోధుమ పిండిలో ఇవన్నీ ఉంటాయి. కనుక మైదాకు బదులుగా గోధుమ పిండిని వాడితే మేలు జరుగుతుంది. రీఫైన్ చేయబడిన పిండిలో గ్లైసీమిక్ ఇండెక్స్ అధికంగా ఉంటుంది. అంటే ఈ పిండిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అమాంతం పెరుగుతాయని అర్థం. ఇది ఏమాత్రం మంచిది కాదు. దీంతో దీర్ఘకాలంలో షుగర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఇప్పటికే షుగర్ ఉన్నవారు మైదాను తింటే షుగర్ మరింత పెరిగి ప్రాణాపాయం సంభవించే పరిస్థితులు ఏర్పడుతాయి. కనుక మైదా మనకు పూర్తిగా హానికరం అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. బరువు పెరుగుతారు..పిండి పదార్థాలను అధికంగా తీసుకుంటే శరీరంలో ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది. దీంతో శరీరం ఉత్పత్తి చేసే ఇన్సులిన్‌ను కణాలు సరిగ్గా గ్రహించలేవు. దీని వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయి. దీర్ఘకాలంలో ఇది డయాబెటిస్‌కు దారి తీస్తుంది. ముఖ్యంగా బరువు పెరగడంతోపాటు టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉంటుంది. అలాగే మైదాను తింటే ఆకలి అంత త్వరగా తీరదు. దీంతో ఆహారం మరింతగా తింటారు. దీని వల్ల శరీరం శక్తిని కోల్పోయినట్లు అవుతుంది. నీరసంగా మారుతారు. అలసటగా అనిపిస్తుంది. అలాగే మూడ్ మారుతుంది. ఒత్తిడి, ఆందోళన పెరుగుతాయి. ఇన్ని అనర్థాలు సంభవిస్తాయి కనుక మైదాకు వీలైనంత దూరంగా ఉంటేనే మంచిదని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. మైదాకు బదులుగా వీటిని తినాలి..అయితే మైదాతో తయారు చేసిన అనేక ఆహారాలు మనకు బయట కనిపిస్తుంటాయి. దీంతో సహజంగానే నోట్లో నీళ్లూరతాయి. అలాంటప్పుడు ఆయా ఆహారాలను తినకుండా ఉండలేకపోతుంటారు. అలాంటి వారు తమ మనస్సును డైవర్ట్ చేసుకునే ప్రయత్నం చేయాలి. ఆయా ఆహారాలకు బదులుగా పండ్లు, నట్స్, విత్తనాలను తినాలి. ఇవి ఆకలిని తగ్గించడమే కాదు, పోషకాలను కూడా అందిస్తాయి. శరీర బరువు తగ్గేందుకు, షుగర్ లెవల్స్ అదుపులో ఉండేందుకు సహాయం చేస్తాయి. రోగాలను తగ్గించడంలో దోహద పడతాయి. కనుక మీకు ఇకపై ఆకలి అయినప్పుడల్లా మైదాతో చేసిన ఆహారాలు కూడా సహజసిద్ధమైన ఆహారాలను తినండి. దీంతో అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు.

## వేసవి ఉక్కపోత నుంచి త్వరగా రిలీఫ్ పొందడానికి ఈ టిప్స్ ఫాలో అవ్వండి..!



వేసవి కాలం మొదలవుతుందంటేనే పెరిగిన వేడి, చెమటలు, ఉక్కపోతలతో చాలా మంది ఇబ్బంది పడతారు. బయట ఎండ ఎంత ఎక్కువగా ఉంటే, ఒంట్లోనూ అంతే వేడి పెరుగుతుంది. దీనివల్ల అలసట, డీహైడ్రేషన్ సమస్యలు వస్తాయి. అయితే కొన్ని చిట్కాలు పాటిస్తే ఒంట్లో చల్లదనం పెరిగి వేడి ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. ఆ చిట్కాలు ఏంటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. వేసవి ఇంకా పూర్తిగా రాకముందే ఎండలు మండిపోతున్నాయి. బయటకు వెళ్లగానే ఒంట్లో వేడి పెరిగి చెమటలు కారిపోతున్నాయి. ఒక్కసారి వేడికి గురైతే మళ్ళీ కూల్ అవ్వడం కష్టం అవుతోంది. ఇంట్లో ఉన్నా ఉక్కపోతగా అనిపిస్తుంది. ఇలాంటివి అన్ని సహజమే కానీ కొన్ని చిన్న జాగ్రత్తలు తీసుకుంటే ఈ వేడి ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. ఎండలో కాసేపు ఉన్నా శరీర ఉష్ణోగ్రత పెరిగిపోతుంది. దీంతో అలసట, నీరసం, డీహైడ్రేషన్ సమస్యలు వస్తాయి. కాబట్టి శరీరాన్ని చల్లగా ఉంచేందుకు నీటిని ఎక్కువగా తాగాలి. కేవలం నీరు కాకుండా మజ్జిగ, అంబలి, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం లాంటి ద్రవాలను తాగితే ఒంట్లో తేమ తగ్గకుండా ఉంటుంది. ఒంట్లో వేడి ఎక్కువగా అనిపిస్తున్నప్పుడు చల్లని నీటితో ముఖం, చేతులు, కాళ్ళను కడుక్కోవడం మంచిది. మరీ ఎక్కువ వేడి అనిపిస్తే మెడ, నుదురు, ఛాతీ వంటి ప్రాంతాల్లో ఐస్ లేదా చల్లటి నీటితో తడి బట్ట వేసుకోవచ్చు. కానీ ఎండలో చాలా టైమ్ గడిపి వెంటనే ఇలా చేయకూడదు. కొంత సేపటి తర్వాత ఇలా చేయాలి. వేసవి సమయంలో ఎక్కువగా చెమటలు పడితే వడదెబ్బ తగిలే అవకాశముంది. కాబట్టి హీట్ జనరేట్ చేసే మసాలా ఫుడ్స్, చాలా స్పైసీ ఐటమ్స్ తక్కువగా తీసుకోవాలి. ఎక్కువగా తేలికపాటి, నీరు ఎక్కువగా ఉండే పదార్థాలు తినాలి. ముఖ్యంగా పొడిబారిన ఆహారం తక్కువగా తీసుకోవాలి. వేసవిలో చాలా మందికి శరీరశ్రమ కష్టంగా అనిపిస్తుంది. కానీ పూర్తిగా వ్యాయామం మానేయకూడదు. ఉదయం లేదా సాయంత్రం వాకింగ్, యోగా లాంటివి చేస్తే ఒంట్లో వేడి పెరగకుండా కంట్రోల్ అవుతుంది. కానీ భారం ఎక్కువగా ఉండే ఎక్సర్‌సైజ్‌లు తగ్గించడం మంచిది. వేసవిలో ఒంట్లో వేడి తగ్గాలంటే వదులుగా ఉండే, గాలి ఆడేలా ఉండే బట్టలు ధరించాలి. కాటన్, లినెన్ లాంటి సహజమైన ఫ్యాబ్రిక్స్ బెస్ట్ ఆప్షన్. నైలాన్, పాలిస్టర్ లాంటి సింథటిక్ బట్టలు చెమటను ఎక్కువగా గ్రహించి అసౌకర్యంగా అనిపిస్తాయి. కాబట్టి వీటిని పూర్తిగా నివారించాలి. ఇలాంటి చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం వల్ల శరీరాన్ని చల్లగా ఉంచుకోవచ్చు. నీరు ఎక్కువ తాగడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం, వ్యాయామం తగ్గించడం, సరైన బట్టలు ఎంపిక చేసుకోవడం ద్వారా వేడి ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. ఈ చిట్కాలు పాటిస్తే ఎండల్లోనూ ఫ్రెష్‌గా, ఎనర్జిటిక్‌గా ఉండొచ్చు.

## చెప్పులు లేకుండా నడిస్తే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు..

చెప్పులు లేకుండా నడవడాన్ని ఎర్తింగ్ అని కూడా పిలుస్తారు. మన దేశంలో ఎప్పటినుంచో ఈ విధానంపై ప్రజల్లో అవగాహన ఉంది. అయితే, ఇటీవల పలు ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి డాక్టర్లు కూడా దీనినే సూచిస్తుండటంతో మరోసారి పాపులర్ గా మారింది. ఉదయాన్నే లేలేత సూర్యకిరణాల మధ్య పచ్చిక బయళ్ల మధ్య నడవడం కొందరికి అలవాటు ఉంటుంది. ఇది కేవలం ఆహ్లాదం కోసం మాత్రమే కాదు.. దీని వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కోరుకునే వారు ఎవరైనా ఎర్తింగ్ పద్ధతిని ఫాలో అవ్వచ్చని నిపుణులు హైలైట్ చెప్తున్నారు. మానవులు రక్షణ కోసం సుమారు 40,000 సంవత్సరాల క్రితం బూట్లు ధరించడం ప్రారంభించారు. అప్పటి నుండి బూట్లు వంపులు ఉన్న చెప్పులు, సపోర్ట్ ఇచ్చేవి, కంఫర్ట్ ఇచ్చేవి ఇలా రకరకాల డిజైన్లు అందుబాటులోకి వచ్చాయి.

ఇంట్లో కూడా చెప్పులేసుకుని తిరిగే రోజులు వచ్చాయి. కానీ ఆధునిక పాదరక్షలు మితిమీరిన మద్దతును కలిగి ఉండటం వల్ల పాదాల కండరాలను ఇవి బలహీనపరిచే అవకాశం ఉందని కొందరు నమ్ముతారు. చెప్పులు లేకుండా నడవడం వల్ల గుర్తించదగిన ప్రయోజనాలు ఉన్నట్టు కొన్ని పరిశోధనల్లో తేల్చారు. చెప్పులు లేకుండా నడవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో తెలుసుకుందాం.. పాదాలు స్ట్రాంగ్ గా మారతాయి..చెప్పులు లేకుండా నడిచే పిల్లలలో తరచుగా బూట్లు ధరించే వారితో పోలిస్తే బలమైన పాదాలు ఉంటాయి. పెద్దలకు, ముఖ్యంగా వృద్ధులకు, పాదాల కండరాలను బలోపేతం చేయడం వల్ల కింద పడిపోకుండా సంరక్షించవచ్చు. 2021 అధ్యయనంలో సపోర్టివ్ ఫుట్‌వేర్ నుండి మినిమల్ ఫుట్‌వేర్‌కు మారిన పెద్దలు ఆరు నెలల్లో పాదాల బలం 57 శాతం పెరిగిందని వెల్లడించిందని కోల్‌కతా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌కు చెందిన వైద్య నిపుణుల పేర్కొంటున్నారు. పాదాలపై ఒత్తిడి తగ్గుతుంది..బూట్లు లేకుండా నడవడం వల్ల పాదాలను ఎన్నో రకాలుగా కదిలించే వీలు కలుగుతుంది. ఇది పాదాల మెకానిజంను మెరుగుపరుస్తుంది. పాదాల్లో ఉండే కొన్ని రకాల వైకల్యాలను తగ్గిస్తుంది. నడకలో ఉండే లోపాలను కూడా దీని ద్వారా మార్చుకోగలరు. చెప్పులు ధరించడానికి అలవాటుపడిన వారు మొదట్లో చెప్పులు లేకుండా నడిచేటప్పుడు పాదాలు కాస్త అసౌకర్యానికి గురికావచ్చు.. మెల్లిమెల్లిగా దీనిని అలవాటు చేసుకోవచ్చు.

## సంతోష్ నగర్ కాలనీలో కట్ట మైసమ్మ బోనాలు



మహబూబాబాద్ / కేసముద్రం / జులై 2/ అక్షరం న్యూస్ :–కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సంతోష్ నగర్ కాలనీలో బుధవారం కట్టమైసమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిని అలంకరించి బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం కోళ్లు, మేకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కాలనీ వాసులతోపాటు మునిసిపాలిటీ పరిధిలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మైసమ్మను మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉప్పుల ఏకాంతం, బెజ్జంకి బ్రహ్మచారి, హేమ నాయక్, మాందాటి హనుమంతు, కొమ్ము భాస్కర్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్కబహిరంగ సభ విజయవంతం చేయండి.

- ముఖ్య నాయకుల సన్నాక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి



మహబూబాబాద్ / కేసముద్రం / జులై 2 / అక్షరం న్యూస్ :–కేసముద్రం మండల కేంద్రంలో గణపతి ఫంక్షన్ హాల్ నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేసముద్రం మండల గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకుల సన్నాక సమావేశానికి మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. అనంతరం ఈ నెల 06న కేసముద్రం మండల కేంద్రంలో జరగబోయే భారీ బహిరంగ సభ మరియు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బహిరంగ సభ ప్రాంగణాన్ని పర్యవేక్షించి, భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, పిసిసి మెంబర్ దశ్రు నాయక్, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ చిదురాల వసంత రావు, ఎండీ ఆయుబ్ ఖాన్,చింతకుంట్ల యాదగిరి,సంకేపెల్లి నారాయణ రెడ్డి,వీరన్న,మండల నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ వెంకన్న,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్,మండల అధ్యక్షుడు గొల్లపల్లి మహేందర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు,మండల నాయకులు, జిల్లా నాయకులు, యువజన కాంగ్రెస్, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన తరుణ్ నాయక్



మహబూబాబాద్ / కేసముద్రం /జులై 2/ అక్షరం న్యూస్ :– వరంగల్ జిల్లా లోని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సగృహంలో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మనోహర్ ని మర్యాదపూర్వకంగా కలిసి చిరు సన్మానం చేసిన మహబూబాబాద్ జిల్లా కేటీఆర్ సేన అధ్యక్షులు వాంకుడోత్ తరుణ్ నాయక్.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ కేటీఆర్ సేనను మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కమిటీలు వేయాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై అమలు చేసే వరకు పోరాడాలని అన్నారు. త్వరలోనే మహబూబాబాద్ జిల్లాలో కేటీఆర్ సేన ఆధ్వర్యంలో భారీ ఎత్తున విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా తరుణ్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా లో ఇప్పటివరకు కొన్ని కమిటీలు వేసామని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడికి తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కేటీఆర్ సేన అధ్యక్షులు మైనల నరేష్ పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ బ్రహ్మంగారి తండా పాఠశాలకు శాశ్వత భవనం నిర్మించండి







మహబూబాబాద్ / కేసముద్రం / జులై 2/ అక్షరం న్యూస్ :–కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలో గల బ్రహ్మంగారి తండాలో ఎంపీపీఎస్ పాఠశాల కు సొంత భవనం కూడా లేక ఇబ్బంది పడుతూ చదువుకుంటున్న విద్యార్థులు. గత కొన్ని సంవత్సరాల నుండి అద్దెభవనంలో విద్యార్థులకు పాఠాలు ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. ఆ అద్దె గది వంట గది అయినప్పటికీ వంట చేసే సమయంలో పొగరావటం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కళ్ళల్లోకి ముక్కులోకి పోయి ఆరోగ్య సమస్యలు తలెత్తిన రోజులు కూడా ఉన్నాయి. ఈ తండాలో పాఠశాల మొదలై సంవత్సరాలు కావస్తున్నప్పటికీ పాఠశాల పునాది చేసినప్పటి నుంచి స్లాబ్ మాత్రమే పడి ఆగిపోయింది. విద్యార్థులు పాఠశాల పెట్టినప్పుడు నుంచి ప్రతి ఏటా సొంత భవనం లేక సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు పాఠశాలకు రాలేక ప్రవేట్ పాఠశాలకు మొగ్గు చూపుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రైవేట్ పాఠశాలల ఫీజులు చాలా భారం కావడంతో కూలి, నాలి చేసి చదివించుకుంటున్నారు. అంతేకాకుండా అద్దె భవనం ఉన్న ఓనర్లు ఎప్పుడు ఏ సమయం పడితే ఆ సమయంలో కాళీ చేయమనడంతో విద్యార్థులకు ఇబ్బందులతో పాఠశాలకు కూడా రాలేకపోతున్నారు. ఈ పాఠశాల మన ఊరు–మనబడి స్కీము లో భాగంగా పాఠశాల భవన నిర్మాణం పిల్లర్ల వరకు పూర్తిచేసుకునే స్లాబ్ వరకు దగ్గర ఆగిపోయింది. పాఠశాలలో ప్రతి ఏటా తగ్గుకుంటూ తగ్గుకుంటూ వచ్చి విద్యార్థుల సంఖ్య ఇప్పటికి 18కి చేరుకున్నది. వీరికి ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. కాబట్టి ఈ పాఠశాల విషయంలో అధికారులు చొరవ తీసుకొని తొందరగా పూర్తి చేస్తారని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లల తల్లిదండ్రులు శాశ్వత భవనం లేదు కాబట్టి పిల్లల ను బడీలో చేర్పించడానికి వెనకకు పోయారు.నేటి బాలలే రేపటి పౌరులుగా తొలిమెట్టుగా ఉండే పాఠశాలలు, ఇలా ఈ దుస్థితిలో ఉండకూడదని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పుకొచ్చారు. ఈ కొత్త విద్యా సంవత్సరం లో అయిన మధ్యలో ఆగిపోయిన భవనం పూర్తి చేసి ఇవ్వాలని తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ సందర్భంగా అధికారులను కోరుతున్నారు.

## ఈనెల 6 వ తేదీన కేసముద్రం కు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాక.



మహబూబాబాద్ / కేసముద్రం /జులై 2 / అక్షరం న్యూస్ :–కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 6 వ తేదీన కేసముద్రం మండల కేంద్రానికి విచ్చేయుచున్న ఈ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి స్వాగతం పలుకుతూ పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి స్థల పరిశీలన చేస్తున్న కేసముద్రం తాసిల్దార్ వివేక్, డిప్యూటీ ఎమ్మార్వో సర్వయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వల్లందాస్ రవి మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా కేసముద్రం మండల కేంద్రంలోని దళిత గిరిజన బహుజనులకు అంబేద్కర్ వాదులకు సొంతం గా అంబేద్కర్ భవన నిర్మాణం లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న సందర్భంలో ఎంతోమంది దాతల ఆర్థిక సాయంతో స్థల సేకరణ చేసి అట్టి స్థలంలో భవనం నిర్మాణం చేయుట చేయుట కొరకు సహకరించిన ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్ మార్కెట్, చైర్మన్ గంట సంజీవరెడ్డి సంబంధిత ముఖ్య నాయకుల సహకారంతో అంబేద్కర్ యువజన సంఘం నాయకులపై ప్రేమ చూపుతూ అంబేద్కర్ భవన నిర్మాణాన్ని మంజూరు చేయించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఈనెల ఆరో తారీఖున ఈ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం జరగబోతున్న శుభ సందర్భంలో కేసముద్రం మండల కేంద్రంలోని ఉన్న అన్ని గ్రామాల దళిత గిరిజన బహుజనలు అంబేద్కర్ వాదులు ఉద్యమ నాయకులు కవులు కళాకారులు మేధావులు దళిత సంఘాల నాయకులు అందరూ కూడా అంబేద్కర్ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా, అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు, సోమారపు మదర్, మంద సాయి బాబా, అన్న పాక వెంకన్న, దండు శ్రీనివాస్, మిట్ట గడుపుల యాకయ్య, జల్లే యాకాంబరం, జల్లంపల్లి శ్రీనివాస్, గద్దల యాక స్వామి, జన్ను కట్టయ్య,అనిల్ జల్లంపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ ఓ సి అందజేసిన వినయ్ రెడ్డి..



నిజామాబాద్ / ఆర్మూర్, / జూలై 02 / అక్షరం న్యూస్ –: ఆర్మూర్ మండలం ఇస్సపల్లి గ్రామానికి చెందిన శెట్టిపల్లి ముత్తన్న ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ సర్జరీ కోసం నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ

కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కి విన్నవించడంతో వారు వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ వో సి ద్వారా 2,50,000/– రూపాయల ఎల్ ఓ సి కాపీని వారి కుటుంబ సభ్యులకు జూబ్లీ హిల్స్ ఆఫీస్ లో బుధవారం ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు వినయ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉపాధి సంబంధిత ప్రోత్సాహక పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

- వరంగల్ ప్రాంతీయ పీఎఫ్ కమీషనర్ శ్రీనివాస్
- 99 వేల 446 కోట్ల వ్యయంతో 2 ఏండ్ల వ్యవధిలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యం..
- 2025 ఆగస్టు 1 నుంచి 2027 జూలై 31 మధ్య సృష్టించబడిన ఉద్యోగాలకు పథకం వర్తింపులి

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 2 (అక్షరంన్యూస్)

ఉపాధి సంబంధిత ప్రోత్సాహక (ఈ.ఎల్.ఐ.) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ వై.డి. శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 99 వేల 446 కోట్ల ఆర్థిక వ్యయంతో 2 ఏండ్ల వ్యవధిలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి సంబంధిత ప్రోత్సాహక పథకాన్ని ఆమోదించిందని, ఇందులో కోటి 92 లక్షల మంది తొలిసారిగా ఉద్యోగంలో ప్రవేశించే లబ్ధిదారులు ఉంటారని అన్నారు. ఉపాధి సంబంధిత ప్రోత్సాహక పథకంలో తొలిసారి ఉద్యోగంలోకి వచ్చేవారికి ప్రోత్సాహకం, యజమానులకు మద్దతు రెండు భాగాలు ఉంటాయని అన్నారు. తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి ఈ పథకం అమలు చేస్తామని అన్నారు. ఈ పథకం ప్రయోజనాలు 2025 ఆగస్టు 1 నుంచి 2027 జూలై 31 మధ్య సృష్టించబడిన ఉద్యోగాలకు వర్తిస్తాయని అన్నారు. వ్యవస్థీకృత రంగాలలో కొత్తగా ఉద్యోగం లోకి వచ్చే వారికి ఒక నెల జీతం (గరిష్టంగా 15 వేల రూపాయల) రెండు విడతలుగా బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని, మొదటి విడత 6 నెలల సేవా అనంతరం, రెండవ విడత 12 నెలల సేవ, ఆర్థిక సాక్షరత కార్యక్రమం పూర్తి చేసిన తర్వాత అందిస్తామని, నెలకు లక్ష రూపాయల లోపు జీతం ఉన్నవారికి ఈ పథకం అమలు అవుతుందని, కోటి 92 లక్షల మంది లబ్ధిదారులకు ఈ పథకం అమలు చేస్తామని అన్నారు.యజమానులకు మద్దతు క్రింద అన్ని రంగాలలో ఉద్యోగాల సృష్టికి ప్రోత్సాహకాలు అందిస్తామని, ముఖ్యంగా తయారీ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ప్రతి కొత్త ఉద్యోగికి యజమానులకు నెలకు 3000 రూపాయల ప్రోత్సాహం రెండు సంవత్సరాల పాటు అందిస్తామని, తయారీ రంగానికి ఈ ప్రోత్సాహకాలు మూడు, నాలుగు సంవత్సరాలకు పొడిగించబడతాయని అన్నారు. 50 మందికి తక్కువ ఉద్యోగులు ఉన్న సంస్థలు కనీసం 2 కొత్త ఉద్యోగులను, 50 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న సంస్థలు కనీసం 5 మంది కొత్త ఉద్యోగుల నియమించి ఆరు నెలల పాటు నిరంతర సేవ చేస్తే ఈ పథకం అమలుకు అర్హులు అవుతారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి సంబంధిత ప్రోత్సాహక పథకం అర్హులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని మరింత సమాచారం కోసం వరంగల్ పిఎఫ్ కార్యాలయాన్ని సంప్రదించాలని వరంగల్ ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ వై.డి. శ్రీనివాస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మీడియా కార్యాలయం పై దాడి సిగ్గుచేటు..

- డాక్టర్ బండి కుమార్..
- దాడి రాజ్యాంగ ఉల్లంఘనే..
- పత్రిక స్వేచ్ఛ భారత రాజ్యాంగంలో ఒక భాగం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 2 (అక్షరంన్యూస్)

హైదరాబాదులోని మహా న్యూస్ కార్యాలయంపై ఇటీవల జరిగిన బిఆర్ఎస్ కార్యకర్తలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని "పీపుల్స్ డైరీ" దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో చీప్ డాక్టర్ బండి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బండి కుమార్ మాట్లాడుతూ... వార్తలు ప్రసారం చేస్తే భౌతిక దాడులకు దిగడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనన్నారు. కార్యాలయం మీద దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న నాలుగవ స్తంభమే మీడియా అన్నారు. ప్రభుత్వాలు పాత్రికేయులకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. దాడులతో ప్రశ్నించే గొంతును నొక్కే ప్రయత్నాలు చేయడం ఇప్పటికైనా మానుకోవాలన్నారు. ప్రజలకు అన్ని విధాలుగా సహకరించేందుకే పత్రికలు ఉన్నాయని పత్రిక స్వేచ్ఛ భారత రాజ్యాంగంలో ఒక భాగమేనని.. అలాంటి పత్రికల మీద దాడి చేస్తే సరైన సమాధానం చెప్పవలసిందేనని వారు హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలి..

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి..
- ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనుల ప్రగతిపై సమీక్ష..
- సీజనల్ వ్యాధుల నియంత్రణ, వనమహోత్సవం..
- ఎల్ఆర్ఎస్ అనుమతులపై అధికారులకు దిశా నిర్దేశం..



నిజామాబాద్ / ఆర్మూర్, / జులై 02 / అక్షరం న్యూస్ – :

పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో పురోగతి సాధించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆర్మూర్ మున్సిపాలిటీని సందర్శించి, పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలు, ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తుదారులకు అనుమతుల మంజూరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఒక్కో వార్డు వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షించిన కలెక్టర్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 617 మందికి ఇళ్లను మంజూరు చేయగా, కేవలం 183 మాత్రమే గ్రౌండింగ్ జరిగాయని అధికారులు, వార్డు ఆఫీసర్ల పనితీరును ఆక్షేపించారు. పరిస్థితి ఇలాగే ఉంటే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల లక్ష్యాన్ని ఎలా సాధిస్తారని నిలదీశారు. అలసత్వ వైఖరిని వీడాలని, ఇకనైనా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. అవసరమైతే ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఇల్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరూ నిర్మాణం చేపట్టేలా అవసరమైన తోడ్పాటును అందించాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు మెప్మా ఆధ్వర్యంలో రుణాలు ఇప్పించేలా చొరవ చూపాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా మహిళా సంఘాలలో సభ్యులుగా లేనట్లయితే, వారిని సభ్యులుగా చేర్పించి రుణాలు మంజూరయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటికే సభ్యులుగా ఉన్న వారికి మూడు రోజులలో, కొత్తగా సభ్యత్వం కల్పించే వారికి వారం వ్యవధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లక్ష రూపాయల వరకు రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. తాను వచ్చే వారం మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. తీసుకున్న రుణాన్ని ఇంటి నిర్మాణానికి వెచ్చించేలా నిశిత పర్యవేక్షణ జరపాలని సూచించారు. కాగా, పచ్చదనాన్ని పెంపొందిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. గత సీజన్ లో నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలను ఆయా కేటగిరీలుగా విభజిస్తూ, పూలు, పండ్ల మొక్కలను నివాస గృహాల కోసం పంపిణీ చేయాలని, మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన మొక్కలను అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ ల కోసం వినియోగించాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నివాస ప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని, మంచినీటితో కూడిన వనరులలో గంబుషియా చేప పిల్లలు వదలాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో, వ్యాపార వాణిజ్య సంస్థలలో విధిగా డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఎక్కడైనా మలేరియా, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదు అయితే, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, స్థానికుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్ధీకరణ అనుమతి మంజూరు చేయాలన్నారు. రెండు పడక గదుల ఇళ్లను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కేటాయించేలా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని తెలిపారు.ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పోర్టల్ లో లబ్ధిదారుల వివరాలు వెంటదివెంట అప్డేట్ చేయాలని అన్నారు సమీక్ష అనంతరం కలెక్టర్ ఆర్మూర్ పట్టణంలోని 11, 12 వార్డులలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులను వారి నివాసాల వద్దకు వెళ్లి కలిశారు.ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.మంజూరీ లభించినందున వెంటనే పనులు ప్రారంభించాలని హితవు పలికారు.ఆర్థిక ఇబ్బందులు వంటి సమస్యలు ఉంటే, మెప్మా ద్వారా రుణం ఇప్పిస్తామని,ఉచితంగా ఇసుక సరఫరా చేయిస్తామని,ఆయా దశల నిర్మాణాలను బట్టి వెంట వెంటనే రూ. 5 లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తోందని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు ఉన్నారు.

## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో డాక్టర్లు కు ఘనంగా సన్మానం..










ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 2 /వైరా (అక్షరంన్యూస్ )

డాక్టర్స్ డే సందర్భంగా వైరాలోని బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో వైరాలోని స్థానిక డాక్టర్స్ అందరికీ వారి నిరంతరం కొనసాగిస్తున్న సేవలకు, వారి త్యాగానికి, వారి యొక్క సహాయ సహకారాలకు, వారి సమర్పణ భావానికి గుర్తుగా అభినందిస్తూ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అందులో డాక్టర్ కోటయ్య, డాక్టర్ మురళీకృష్ణ , డాక్టర్ చంద్రకళ, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి , 'డాక్టర్ కవిత గారు డాక్టర్ నవీన్, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ మహేష్,డాక్టర్ హరిత, .రాజయోగిని బ్రహ్మకుమారి అరుణ గీత బ్రహ్మకుమారి గీత.పాల్గొన్నారు.. డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్స్ అందరూకలిసి కేక్ కట్ చేసి కట్ చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి..

- **50 మందికి రూ. 11.24లక్షల మేరకు లబ్ధి ..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 2 (అక్షరంన్యూస్)

ఖమ్మం: ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు తన సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి(సీ ఎంఆర్ ఎఫ్) చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి పంపిణీ చేశారు. ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 50 మందికి రూ.11.24 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ.. వేగంగా చెక్కులు మంజూరు చేస్తోందని చెప్పారు. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. ఇప్పటివరకు తన సిఫారసుతో అర్హులైన 1100మంది పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, పదుల సంఖ్యలో ఎల్ఓసీ పత్రాలు మంజూరైనట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ఇరు కుటుంబాలకు ఎంపీ రఘురాం రెడ్డి పరామర్శ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 2 (అక్షరంన్యూస్)

కూసుమంచి/ఖమ్మం: కూసుమంచి మండలంలోని చేగొమ్మ గ్రామంలో వెల్ది లక్ష్మీనారాయణ ఇటీవల మరణించగా.. బుధవారం వారి నివాసానికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి వెళ్లి పరామర్శించారు. మృతుడి భార్య, కుమారులు, కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం మాతృమూర్తికి నివాళులు.. పుచ్చకాయల అచ్చమ్మ ఇటీవల మరణించగా.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం నగరంలోని కవిరాజ్ నగర్ లో గల వారి నివాసానికి వెళ్లి.. అచ్చమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఆమె కుమారుడు పుచ్చకాయల వీరభద్రం, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మక్కా శేఖర్ గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఆర్టిఏ డైరెక్టర్ వెంకన్న, కమతా రామకృష్ణ, నల్లమోతు రవి, భోజెడ్ల సతీష్, ఏపూరి మల్లికార్జున్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరన్న బోనాలు



ఓదెల/ పెద్దపల్లి/జూలై (అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని గూడెం గ్రామంలో గొల్ల కురుమస్తుల ఆరాధ్య దైవమైన బిరన్న స్వామి బోనాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు బోనాలు తో డప్పుసప్పులతో శివశక్తుల పూనకాలతో ఊరేగింపుగా బీరన్న స్వామి ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఏటా తొలకరి జల్లులు మొదలు కాగానే తొలి ఏకాదశి ముందు మరియు సంక్రాంతికి దర్శించుకుంటామని ఆ స్వామివారికి ఘనంగా బోనాలు సమర్పించి ముక్కులు చెల్లించుకుంటామని అన్నారు పల్లెల్లో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆ స్వామివారి దయ అందరిపై ఉండి పాడిపంటలు పండి వర్షాలు సుభిక్షంగా పడాలని మొక్కుకున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్ల స్వామి కురుమ పెద్దలు రాజ కొమురయ్య బీరయ్య బోధలు కుమారస్వామి సదయ్య తో పాటు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## ఖమ్మం రూరల్ ఏసీపీ, ఠాణా భవణాన్ని ప్రారంభించిన మంత్రి, ఎంపీ రఘురాం రెడ్డి..







ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 2 (అక్షరంన్యూస్)

ఆధునికీకరించిన ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్, ఏసీపీ కార్యాలయ నూతన భవనాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఠాణా ప్రాంగణంలో మొక్కలు నాటారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి.. నూతన భవనాన్ని పరిశీలించి శుభాకాంక్షలు తెలిపారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు తీసుకోవాలి ప్రసన్నకుమారి







ఓదెల/ పెద్దపల్లి జులై 02

(అక్షరం న్యూస్) సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్న కుమారి ఈ సందర్భంగాబుధవారంఓదెల మండలంలోని ఓదెల పొలానూర్ ప్రాథమిక ఆస్పత్రుల ను ఆకస్మిక తనిఖీ చేశారు అదేవిధంగా ఓదెల గ్రామంలో పలు వార్డుల్లో డ్రైనేజీలను పరిశీలన చేశారు .ఈ సందర్భంగా ప్రాథమిక ఆసుపత్రి డాక్టర్లకు,సిబ్బందికి సీజన్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై పలు సలహాలు సూచనలు చేశారు.అనంతరం డిఎంహెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్నకుమారి మాట్లాడుతూ వర్షాకాలం సమీపించడంతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఆయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. గ్రామాల్లోని ప్రజలు ఇంటి ఆవరణలో నీటిని నిలువలు లేకుండా చూసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగడంతో పాటు వేడి ఆహారాన్ని తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ వెంట ప్రాథమిక ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

## బీహార్‌లో బూత్‌స్థాయి ఏజెంట్ల పెంపు

- ఆందోళనలు రాకుండా ముందే చర్యలు
- నివాసం ఉన్న చోటే ఓటు ఉండాలని ఆదేశాం

**న్యూఢిల్లీ,జులై2** బీహార్‌లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కోసం బూత్ స్థాయి ఏజెంట్ల (బిఎల్ఎ)ను పెంచాలని ఎన్నికల కమిషన్ బుధవారం ఆదేశించింది. తర్వాత ఆందోళనలు లేవనెత్తకుండా ముందుగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రణాళిక ప్రకారం సజావుగా కొనసాగుతోందని, జూన్ 24న జారీ చేసిన ఆదేశాలను పాటిస్తోందని ఇసి పేర్కొంది. ఎస్ఐఆర్ పక్రియ గురించి రాజకీయ పార్టీలతో బుధవారం జరగాల్సిన సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఇసి వర్గాలు తెలిపాయి. భారీ కసరత్తులో సుమారు లక్షమంది శిక్షణ పొందిన బూత్ లెవల్ అధికారులు, 243 మంది ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, 38 జిల్లా, ఎన్నికల అధికారులు, 9 డివిజన్‌ల కమిషనర్లు,బీహార్ ప్రధాన ఎన్నికల అధికారి సమన్వయంతో లక్షమంది వాలంటీర్లు పాల్గంటారు. ఇసిఐ ద్వారా నమోదు చేసిన గుర్తింపుపొందిన జాతీయ, రాష్ట్రీయ రాజకీయ పార్టీలు ఇప్పటికే పోలింగ్ స్టేషన్లలో 1.5లక్షలకు పైగా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకున్నప్పటికీ, పార్టీలు అదనపు బిఎల్ఎలను నియమించడానికి సమయం ఉందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. తర్వాత ఫిర్యాదు చేయడం కన్నా ముందుగానే ఎక్కువ మంది బిఎల్ఎలను నియమించాలని ఇసి వర్గాలు తెలిపాయి. ఇదిలావుంటే ప్రజలు తాము ఎక్కడ నివాసం ఉంటున్నారో అక్కడే ఓటర్లుగా నమోదు చేసుకోవాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు. తమకు సొంత ఇల్లు వేరే చోట ఉందని అక్కడ ఓటరుగా నమోదు చేసుకోకూడదన్నారు. బిహార్‌లో ఓటర్ల జాబితాలను ప్రత్యేకంగా ముమ్మర తనిఖీ చేస్తున్ననేపథ్యంలో ఆయన ఈమేరకు తెలిపారు. నివాసం ఉంటున్న చోటే ఓటు ఉండాలన్న నిబంధన పాటించాలని అన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ప్రజలు తాము ఏ అసెంబ్లీ నియోజకవర్గంలో నివాసం ఉంటున్నారో అక్కడ మాత్రమే ఓటుహక్కు పొందాలని తనను కలిసిన బూత్ స్థాయి అధికారులకు సీఈసీ వివరించారు. ఢిల్లీలో నివాసం ఉంటూ పట్నాలో ఇల్లు ఉందని అక్కడ ఓటుహక్కు పొందలేరని పేర్కొన్నారు. ప్రజలు తాము వలస వెళ్లిన చోట ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, కాని పాత నియోజకవర్గంలో ఓటరు కార్డును ఉంచుకోవడం శిక్షార్హమైన నేరమని ఈసీ అధికారులు తెలిపారు.

## టిబెట్ బౌద్ధగురువు ఎంపికలో చైనా జోక్యం సహించడం

- తన వారసత్వం కొనసాగాలా లేదా అన్నది ప్రజలే నిర్ణయిస్తారు
- సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దలైలామా

న్యూఢిల్లీ,జులై2( టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తాజాగా చైనాకు షాక్ ఇచ్చారు. 15వ దలైలామా ఎంపిక పక్రియ కొనసాగుతుందని.. దానిని నిర్వహించే అధికారం గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని తేల్చిచెప్పారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.తన వారసత్వం కొనసాగాలా, వద్దా అనే విషయాన్ని ప్రజలే నిర్ణయిస్తారని తాను 1969లోనే వెల్లడించినట్లు దలైలామా పేర్కొన్నారు. తాజా అభిప్రాయాల ఆధారంగా గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్ మాత్రమే దలైలామా పునర్జన్మను నిర్ణయిస్తుందని.. ఈ పక్రియలో మరెవరికీ జోక్యం చేసుకొనే అధికారం లేదని తేల్చిచెప్పారు. 2011 సెప్టెంబర్ 24నే తాను టిబెట్ బౌద్ధ మత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో భేటీ నిర్వహించి.. తన వారసుడి ఎంపిక కొనసాగించాలా..? అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. దీనికి అన్నివర్గాల నుంచి సానుకూల స్పందనలు వచ్చాయన్నారు. స్పందించిన వారిలో టిబెట్ మతపెద్దలు, చైనాలోని వారు కూడా ఉన్నట్లు వెల్లడించారు. తన వారసత్వం భవిష్యత్తులో కొనసాగాలని వారంతా కోరుకున్నట్లు తెలిపారు.

# ఖమ్మం రూరల్ ఏసీపి కార్యాలయం,రూరల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన... మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి










ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 2 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్‌పోలీస్ నూతన కార్యాలయం మరియు ఆధునీకరించిన ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి తో కలిసి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. బాధితులు నిర్భయంగా పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసే అనువైన పరిస్థితులు కల్పించేలా అధునాతన వసతులు కల్పించిన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అడిషనల్ డిసిపి ప్రసాద్ రావు, ఏసీపిలు తిరుపతిరెడ్డి, రమణమూర్తి పాల్గొన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.

## వైరా లో ఘనంగా ఆంధ్రజ్యోతి ఛానల్ రిపోర్టర్ అక్కిశెట్టి రవితేజ జన్మదిన వేడుకలు...









ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 2/ వైరా (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానల్ రిపోర్టర్ అక్కిశెట్టి రవితేజ జన్మదిన వేడుకలను రాజకీయ ప్రముఖులు జర్నలిస్టులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ అక్కిశెట్టి రవితేజ ను ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వీరంశెట్టి సీతారాములు, రేచర్ల పుల్లయ్య, రేచర్ల నాగేశ్వరరావు రేచర్ల విశ్వనాథం,రేచర్ల వెంకటేష్, సయ్యద్ అన్వర్ పాషా,బండ్ల కృష్ణయ్య, కురిసేటి వెంకటేశ్వర్లు, కొల్లా చక్రి, రావూరి అజయ్,వైరా జర్నలిస్టులు ఎపూరి రాజారావు,ఎక్కిరాల శ్రీనివాస్,గద్వాల రవీందర్, మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు .

# జిఎస్టీ బాదుడుపై నోరు మెదపని చంద్రబాబు

హైదరాబాద్, జులై2

జిఎస్టీ ఏ ముహూర్తాన వచ్చి చేరిందో కానీ ప్రజల నడ్డి విరుస్తోంది. ఎంతగా అంటే ఏది కొన్నా దానిపై అధిక మోతాదులో పన్నులకే సరిపోతోంది. చివరకు మనం ఆరోగ్యం కోసం తీసుకున్న ఇన్సూరెన్స్, సేవింగ్స్ కోసం తీసుకున్న జీవితభీమాలపైనా జిఎస్టీ తప్పడం లేదు. 12 నుంచి 18శాతం ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. ఎన్‌డిఎ కూటమిలో ఉన్న టిడిపి, నితీశ్ కుమార్ పార్టీలతో సహా ఇతర చిల్లర పార్టీలు కూడా దీనిపై మోడీని నిలదీయడం లేదు. ప్రజలు పడుతున్న బాధలకన్నా ఆదాయం సమకూరడమే వారికి ముఖ్యమయ్యింది. ఎందుకంటే జిఎస్టీ ఎంత వసూలు అయితే అందులో సగం రాష్ట్రాలకు వెళుతుంది. దీంతో పెన్షన్లు, కిలో రూపాయి బియ్యం ఇవ్వడం వంటివి అలవాటు చేసుకున్నారు. పెన్షన్ల పంపిణీకి స్వయంగా సిఎం చంద్రబాబు వెళ్లడం, పెద్దపెద్ద మీటింగ్‌లు పెట్టడం, చెక్కులు అందించడం దారుణం కాక మరోటి కాదు. ప్రతినెలా ఇవి ఖాతాల్లో నమోదు అవుతాయి. వీటికోసం హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాలు వేసుకుని వెళ్లి చెక్కులు అందించడం దుబారా ఖర్చు కాక మరోటి కాదు. ఇంతగా దుబారా జరుగుతున్న ఎవ్వరూ నిలదీయడం లేదు. దుబారా పథకాలతో ఓట్లు దండుకునే ఎత్తులు తప్ప రాజకీయ నాయకులకు దేశం, రాష్ట్ర, ప్రజల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకుండా పోయింది. దుబారాలపై పరస్పరం విమర్శలు చేసుకోవడం ఫ్యాషన్‌గా మారింది. ఇకపోతే క్వాంటమ్, పోలవరం, అమరావతి గురించి మాట్లాడుతున్న చంద్రబాబు జిఎస్టీ వడ్డింపులపై మాట్లాడడం లేదు. ఎందుకంటే మోడీకి కోపం తెప్పించే ఏ పనీచేయక పోవడమే ఉత్తమమని భావిస్తున్నారు. గతంలో మోడీతో పెట్టుకుని ఐదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న అనుభవం ఉంది. ఇకపోతే తాజా గాణాంకాల మేరకు రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు పెరిగాయి. ఈ ఏడాది జూన్‌లో రూ.2,591 కోట్ల నికర జీఎస్టీ వసూలైంది. 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి జూన్ నెలకు ఇదే అత్యధికం. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మొత్తం వసూలైన నికర జీఎస్టీ రూ.8,860 కోట్లు. గతేడాది జూన్‌లో వచ్చిన రూ.3,910 కోట్ల పన్ను ఆదాయం కంటే ఇది 6.58 శాతం ఎక్కువ. ఈ ఏడాది జూన్‌లో ఐజీఎస్టీ సెటిల్మెంట్ రూ.1,365 కోట్లు వచ్చింది. వృత్తి పన్ను రూ.29 కోట్ల నుంచి రూ.49 కోట్లకు పెరిగింది. లిక్కర్‌పై వ్యాట్ రూ.61 కోట్ల నుంచి రూ.86 కోట్లకు, పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ రూ.1,380 కోట్ల నుంచి రూ.1,435 కోట్లకు పెరిగింది. ఇవన్నీ బాబు లాంటి వారికి ఆనందం కలిగించేవే. ఎందుకంటే ఆదాయం వస్తే తమ వాటా కూడా వస్తుందన్న ఆనందం. అందుకే బాబు జిఎస్టీపై నోరు మెొఎదపడం లేదు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాట్ స్థానంలో జీఎస్టీ పన్ను విధానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇది ప్రభుత్వానికి ఆదాయం పెరగటానికి తోడ్పడింది. గత పార్లమెంట్ సమావేశాల్లో ఇన్సూరెన్స్‌పై జీఎస్టీ తగ్గించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నిర్మలా సీతారామన్ ఈసడించుకున్నారు. నిజానికి ప్రజల సమస్యలను తెలుసుకునే బదులు ఎదురుదాడి చేశారు. అయితే ప్రస్తుతం మధ్యతరగతి భారతీయులకు అనుగుణంగా పన్ను రేట్లలో తగ్గింపును అందించ బోతున్నట్లు వెల్లడైంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం అనేక వస్తువుల ధరలను అధిక జీఎస్టీ బ్రాకెట్ నుంచి తక్కువ పన్నులకు మార్చాలని కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు వెల్లడైంది. ఇదే నిజమైతే దీనిపై చర్చ చేయాలి. ఏయే రంగాల్లో ప్రజలు బాధపడుతున్నారో గుర్తించాలి. రాష్ట్రాల సిఎంలతో చర్చించాలి. అయితే ప్రస్తుతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ఆదాయం కలిగిన ప్రజల కోసం జీఎస్టీ పన్నుల విషయంలో కూడా పెద్ద మార్పులకు కేంద్రం శ్రీకారం చుడుతోందని సమాచారం. దీనికింద 12 శాతం కింద ఉన్న అనేక వస్తువులపై పన్నును 5 శాతానికి తగ్గించనున్నట్లు వెల్లడైంది. నిజంగా ఇలాంటి ఆలోచన ఉంటే అనేక రంగాలపై పన్ను శాతాన్ని అత్యదికంగా 5శాతానికి తగ్గిస్తే మేలు. ఇకపోతే పన్నుల్లో హేతుబద్దత లేకపోవడం వల్ల చిన్న,మధ్యతరగి ప్రజలు, కంపెనీలు జిఎస్టీ కట్టుకోలేక దివాళా తీస్తున్నారు. వస్తువలపై డబుల్ డబుల్ పన్నులు పడుతున్నాయి. ఉప్పులు, పప్పులపై జిఎస్టీ పద్దాక కూడా ఇడ్లీ దోశలపై పన్నులు వాయిస్తున్నారు. మధ్యతరగతి ప్రజలు హోటల్‌కు వెళ్లి టిఫిన్ చేయలేని దుస్థితి నెలకొంది. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ప్రధాని మోడీ చెబుతున్నట్లుగా 2047 నాటికి దేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే విద్యారంగం, వ్యవసాయరంగం కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. అత్యధిక అక్షరాస్యత వున్న కేరళ తలసరి ఆదాయం దేశంలో మొదటి స్థానంలో వుంది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ..శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య,

- రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మేకల మల్లిబాబు యాదవ్







ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 2 (అక్షరంన్యూస్)

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని, ప్రస్తుతం రానివాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దశలవారీగా ఇండ్లతోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలు మంజూరు అవుతాయని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రా%శీ% రెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, గింజల నర్సిరెడ్డి అన్నారు. బుధవారం నాడు కామేపల్లి మండలంలోని రాయగూడెం, బర్లగూడెం, గోవింద్రాల తదితర పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ప్రధాన సంక్షేమ కార్యక్రమాలైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన అనంతరం మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలు వలన ఎంతో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా సంక్షేమం కోసం మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేస్తూ ఉందని, గత ప్రభుత్వం ఏమి చేయలేక పోయినప్పటికీ, ప్రజలు ఎక్కడ మరిచిపోతారు అని భయంతో తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రతిసారి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తుందని, దీనికి దీటుగా రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ సత్తా చూపాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రవీందర్, గింజల నర్సిరెడ్డి, జగన్నాథ్ రెడ్డి, తోటకూరి శివయ్య, ధనియాకుల హనుమంతరావు, మాలోత్ సరిరామ్ నాయక్ , మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్, మద్దినేని రమేష్, నల్లమోతు లక్ష్మయ్య,దమ్మాలపాటి సత్యం,చింటూ నాయక్ బొడ్డు లక్ష్మీనారాయణ బావ్ సింగ్ ఆలోత్ మోహన్, గుగులోత్ రవి, పర్మిశెట్టి సాంబయ్య లకావత్ రాములు, బానోతు ధాన్య, ఆలెం రవి గోపిరెడ్డి కోల వెంకటేశ్వర్లు, జక్కంపూడి వెంకటేశ్వర్లు చల్ల మల్లయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు అధికారులు అనధికారులు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు

## నెగెటివ్ ప్రచారానికి చెక్

### మంచు విష్ణును ఫాలో అవుతానన్న దిల్ రాజు



నెగెటివ్ ట్రోలింగ్‌ని, ఫేక్ రివ్యూస్‌ని అరికట్టడంలో మంచు విష్ణుని ఫాలో అవుతాం అని ప్రముఖ నిర్మాత దిల్ రాజు అన్నారు.. 'కన్నప్ప' మూవీ విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం చాలా ఉపయోగపడేదని అభినందించాడు. ఇకపై మేము కూడా అదే ఫాలో అవుతామని చెప్పారు. మంచు విష్ణు నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా రిలీజ్‌కి రెండు రోజుల ముందే మంచు విష్ణు ఓ హెచ్చరికను జారీ చేశారు. 'కన్నప్ప' సినిమాని టా÷-గ్గ్÷ట్‌గా చేసుకొని కావాలని ఎవరైన నెగెటివ్‌గా పోస్టులు పెట్టిన, వ్యక్తిగత టార్గెట్ చేసిన.. ఉద్దేశ్యపూర్వకంగా విమర్శలు చేస్తూ పరువుకు భంగం కలిగిస్తే కోర్టు ద్వారా చర్యలు తీసుకుంటాం' అని హెచ్చరిస్తూ పబ్లిక్ కాషన్ నోటీస్‌ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది మంచి ఫలితాన్ని ఇచ్చింది. రిలీజ్ తర్వాత ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్ పెద్దగా జరగలేదు. ట్వీటర్‌లో సినిమాపై, మంచు ఫ్యామిలీపై నెగెటివ్ పోస్ట్‌లు పెట్టలేదు. సినిమాకు విమర్శల కంటే ప్రశంసలే ఎక్కువగా వచ్చాయి. అయితే ఈ విషయంలో దిల్ రాజు విష్ణు పద్ధతికి ఫిదా అయ్యారు..ఆయన నిర్మించిన తాజా చిత్రం 'తమ్ముడు' జులై 4న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన మీడియాతో ముచ్చటిస్తూ.. నెగెటిట్ ట్రోలింగ్‌పై స్పందించారు.. ' 'కన్నప్ప చిత్రబృందం మంచి నిర్ణయం తీసుకుంది. రిలీజ్‌కు ముందే అలా ఒక హెచ్చరిక జారీచేసింది.. దీంతో ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్, పైరసీ తగ్గిపోతుంది. అలా అని రివ్యూస్‌ని ఆపడం మా ఉద్దేశం కాదు. రివ్యూస్ రాయండి. కానీ రాసే ముందు ఒక్కసారి ఆలోచించండి. సినిమాపై కావాలని నెగెటివ్‌గా రాస్తే.. ఎక్కువగా నష్టపోయేది నిర్మాత మాత్రమే. హీరోలు, దర్శకులు ఈ సినిమా కాకపోతే మరో సినిమాతో హిట్ కొడతారు. కానీ నిర్మాత అయితే ఆ సినిమాకు డబ్బులు పోగొట్టుకోవాల్సిందే కదా? అది దృష్టిలో పెట్టుకొని జన్యూన్‌గా రివ్యూస్ ఇవ్వండి. దయచేసి హెల్ప్ చేయకపోయినా పర్లేదు ..డ్యామేజ్ మాత్రం చేయద్దు' అని దిల్ రాజు విజ్ఞప్తి చేశాడు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సరి చేస్తూ, పేదలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు....









- మ్సరాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ..
- ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పర్యటించిన మంత్రివర్యులు పొంగులేటి..

ఖమ్మం/ స్టాఫ్ జూలై 2 తల్లాడ ( అక్షరంన్యూస్)

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సరి చేస్తూ, పేదలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రివర్యులు, బుధవారం సాయంత్రం ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించారు.ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు గ్రామంలో పొన్నెకల్లు నుండి నర్సింహాపురం వయా పొన్నేకల్ చెరువు వరకు 2 కోట్ల 53 లక్షల రూపాయలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, పొన్నేకల్ గ్రామంలో (18) మంది డబల్ బెడ్రూం లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఆధునీకరించిన ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ను స్థానిక ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు.అనంతరం ఏదులాపురం నుండి గొల్లగూడెం రోడ్డు వయా ఆదిత్య నగర్ లింకు రోడ్డు వరకు 88 లక్షలతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు, ఏదులాపురం నుండి గొల్లగూడెం- ముత్తగూడెం జెడ్పీ రోడ్డు వరకు 83 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లిమంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి ప్రజల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ప్రభుత్వ పాలన వచ్చిందని, పేదలకు అండగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలను 200 శాతం పెంచామని అన్నారు.గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తే, ప్రజా ప్రభుత్వం రైతులకు అందించే సహాయం 12 వేలకు పెంచి, 9 రోజుల వ్యవధిలో దాదాపు 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతులకు సంబంధించి సుమారు కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసామని అన్నారు.గత ప్రభుత్వ హయంలో పేదలకు ఇల్లు నిర్మించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో భూములు కోల్పోయిన (42) మంది భూ నిర్వాసితులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని, ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారికి కూడా ప్రభుత్వం తప్పనిసరిగా ఇంటి పట్టాలు మంజూరు చేస్తుందని అన్నారు.ఏదులాపురం మున్సిపాలిటీలో కోటి 46 లక్షల రూపాయలతో అనేక సీసీ రోడ్లు పూర్తి చేసుకున్నామని, 45 కోట్ల రూపాయలతో తరుణి హాట్ లో సమీకృత కార్యాలయాల కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామని అన్నారు. విద్యుత్ సమస్య పరిష్కరించేందుకు ఏదులాపురంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ త్వరలో పూర్తి చేసుకోనున్నామని అన్నారు. ఏదులాపురం ప్రాంతంలో అర్హులైన పేదలను గుర్తించి ఇంటి స్థలాలు అందిస్తామని అన్నారు.లిఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూలి మున్నేరు వాగులో డ్యామేజ్ జరిగిన ఇండ్లకు బదులుగా పేదలకు ఇంటి పట్టాలు అందిస్తున్నామని అన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ పేదలకు నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, రైతు భరోసా కింద 9 వేల కోట్ల రూపాయలు సహాయం అందించామని, 50 లక్షల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకు జీరో బిల్ తో విద్యుత్తు అందిస్తున్నామని, మహిళలకు సంవత్సరానికి 3 వేల 700 కోట్లు ఖర్చు చేసి ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లను పూర్తి స్థాయిలో వేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను దశల వారీగా పూర్తి స్థాయిలో అర్హులకు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ రామ్ ప్రసాద్, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# అరంగేట్రంలోనే అదరగొట్టిన కోడి యూసుఫ్

సౌతాఫ్రికాకు ఓ కొత్త స్టార్ ప్లేయర్ దొరికేశాడు. జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో అరంగేట్రం చేసిన యువ పేసర్ కోడి యూసుఫ్ తన బౌలింగ్‌తో అదరగొట్టేశాడు. తన బౌలింగ్?తో బ్యాట్స్‌మెన్‌ను బెంబేలెత్తించి ఏకంగా మూడు వికెట్లు తీశాడు. తన బౌలింగ్ చూస్తుంటే సౌతాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ గుర్తుకు వస్తున్నాడని అభిమానులు అంటున్నారు. మరి ఈ కోడి యూసుఫ్ ఎవరు? అతని బ్యాక్‌గ్రౌండ్ ఏంటో వివరంగా తెలుసుకుందాం. కోడి యూసుఫ్ రాకతో సౌతాఫ్రికా టీం బౌలింగ్ విభాగానికి కొత్త బలం వచ్చి చేరింది. ఈ 27 ఏళ్ల యువ పేసర్ జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆరంగేట్రంలోనే అద్భుతంగా బౌలింగ్ వేసి అందరి దృష్టిని తన వైపు తిప్పుకున్నాడు. తన 14 ఓవర్ల స్పెల్‌లో కేవలం 42 పరుగులు ఇచ్చి మూడు కీలక వికెట్లు పడగొట్టాడు. జింబాబ్వే కీలక బ్యాట్స్‌మెన్లు అయిన తకుద్జ్వనషే కైటానో, నిక్ వెల్చ్, వెల్లింగ్‌టన్ మసకద్జాను ఫెవీలియన్?కు పంపాడు.సౌతాఫ్రికా తమ మొదటి ఇన్నింగ్స్‌ను 418 పరుగుల వద్ద డిక్లేర్ చేయగా, జింబాబ్వేను 251 పరుగులకే ఆలౌట్ చేయడంలో కోడి యూసఫ్ కీలక పాత్ర పోషించాడు. అతని ఈ బ్లాక్‌బస్టర్ అరంగేట్రం అభిమానులందరినీ ఆకట్టుకుంది. ముఖ్యంగా, అతని బౌలింగ్‌లో దక్షిణాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ ను గుర్తుచేసే కొన్ని అంశాలు కనిపించాయని క్రికెట్ నిపుణులు అంటున్నారు. కోడి యూసఫ్ దక్షిణాఫ్రికాలోని క్నిస్నా పట్టణంలో ఏప్రిల్ 10, 1998న జన్మించాడు. ప్రస్తుతం తన వయసు 27 సంవత్సరాలు. జాతీయ జట్టులోకి రాకముందు, యూసఫ్ డొమెస్టిక్ క్రికెట్‌లో గౌటెంగ్, లయన్స్ జట్ల తరఫున ఆడాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో యూసఫ్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అతను ఆడిన 33 మ్యాచ్‌లలో ఏకంగా 103 వికెట్లు తీసి సత్తా చాటుకున్నాడు. ఈ అద్భుతమైన ప్రదర్శన కారణంగానే తనకు సౌతాఫ్రికా టెస్ట్ లో ఛాన్స్ దొరికింది. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో యూసఫ్ ఎనిమిది సార్లు నాలుగు వికెట్ల హాల్స్, నాలుగు సార్లు ఐదు వికెట్ల హాల్స్ సాధించాడు. ఈ సమయంలో తన ఎకానమీ 3.38గా ఉంది.కోడి యూసఫ్ దక్షిణాఫ్రికాకు చెందిన టీ20 లీగ్ %యా%20లో కూడా ఆడుతాడు. అతను పార్ల్ రాయల్స్ జట్టు తరఫున ఐదు మ్యాచ్‌లలో మూడు వికెట్లు తీశాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609